


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 251 గురువారం 10 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




## భారత్, రష్యా రక్షణ ఒప్పందం

- ఈ సారి ఆ మూడింటిపైనే మెయిన్ ఫోకస్?!
- ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ సుఖోయ్-57 సాంకేతిక బదిలీ
- అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్
- ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే మూడు ప్రధాన అంశాలు




## విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

- సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుంది: సుప్రీంకోర్టు
- ఎన్‌సీఈఆర్‌టీపై కీలక వ్యాఖ్యలు చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని వెల్లడి
- అయితే వాటిని సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా వ్యక్తం చేయాలని సూచన

# భూముల భద్రతే లక్ష్యం

- వచ్చే మార్చి నాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అరాచకాలు..
- తండ్రే భరించలేకపోయారు
- ప్రతీకారం తీర్చుకునేందుకు నిమిషం చాలు... కానీ సహనంతో వ్యవహరిస్తా
- నన్ను ఇబ్బంది పెట్టినట్టే... పవన్ కళ్యాణ్‌నూ వేధించారు
- పి.గన్నవరం సభలో సీఎం చంద్రబాబు



**పి.గన్నవరం**

రాజకీయ కక్షలకు తాను ఎన్నడూ ప్రాధాన్యం ఇవ్వనని... ప్రజల కోసం... రాష్ట్రాభివద్ధి కోసం సహనంతో.. ఓపిగ్గా ఉండడం తనకు అలవాటని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విలువలతో కూడిన రాజకీయం, పేద ప్రజలకు మెరుగైన జీవితం, తెలుగుజాతి అభివద్ధి కోసం తాను నిరంతరం ఆలోచిస్తానని స్పష్టం చేశారు. మీ భూమి--మీ హక్కు కార్యక్రమంలో భాగంగా బుధవారం కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన సభలో ప్రసంగించారు. దీంట్లో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు కొన్ని కీలకాంశాలను ప్రస్తావించారు. - మిగతా3లో



## స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడాలి


- దౌర్జన్యాలతో పాలకులు ఎప్పటికీ రాజ్యం చేయలేరు
- వైయస్ఆర్‌సీపీ జెండా ఎగరాలి
- నాయకులు, కార్యకర్తల సమావేశంలో వైసీపీ అధినేత జగన్
- పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు వైయస్ జగన్ దిశానిర్దేశం

**తాడేపల్లి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడి పోరాడాలని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకు లు, ముఖ్య కార్యకర్తలతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ పరిస్థితులు, - మిగతా3లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

- కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీకి రూ.1,472.8 కోట్ల నిధులు
- కాంగ్రెస్ మొత్తం రూ.207.17 కోట్లు
- ఈసీకి సమర్పించిన ఖర్చుల వివరాల్లో వెల్లడి



## విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం
- ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందన్న తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు



## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?



- అఫిడవిట్ వేయాలని హైకోర్టు ఆదేశం
- అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై న్యాయస్థానం ఆరా
- అన్ని అంశాల గురించి వివరాలు సమర్పించాలని ఆదేశాలు
- సమగ్ర వివరాలు కోరిన హైకోర్టు

**అమరావతి**

విజయనగరం జిల్లా భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి రవాణా సదుపాయాలపై హైకోర్టు స్పందించింది. విశాఖపట్నం నగరం నుంచి ఈ కొత్త విమానాశ్రయా నికి ప్రజా రవాణా (కనెక్టివిటీ) సరిగ్గా లేకపోవడం వల్ల ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందులో భాగంగా విమానాశ్రయం చేరుకునేందుకు - మిగతా3లో

# ప్రభుత్వ పథకాల అర్హులను ఇట్టే గుర్తించొచ్చు



- ఐఐటీ కాన్పూర్ ఏఐ 'ఫ్యామిలీ స్కోర్'
- ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేసిన ఐఐటీ కాన్పూర్
- సమయంతో పాటు డబ్బు ఆదా
- ఏపీ ప్రభుత్వంతో ఐఐటీ కాన్పూర్ సహకార ఒప్పందం

**అమరావతి**

ఇప్పటికే ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న డేటాను ఉపయోగించి, సంక్షేమ పథకాలకు అర్హులయ్యే కుటుంబాలను గుర్తించే ఫ్యామిలీ స్కోర్ అనే ఏఐ ఆధారిత వ్యవస్థను ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఇంటింటికీ సర్వేల అవసరం లేకుండానే ఓ కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థికస్థితిని అంచనా వేయడానికి వీలు కలుగుతుంది. తద్వారా తక్కువ ఖర్చుతో పాటు తక్కువ సమయంలోనే అర్హులైన కుటుంబాలను గుర్తించడం సాధ్యమవుతుంది. అంటే ఏ కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అవసరమో 'ఫ్యామిలీ స్కోర్' ద్వారా తెలుసుకోవచ్చు. ఈ మేరకు ఐఐటీ కాన్పూర్, ఏపీ ప్రభుత్వం మధ్య ఓ సహకార ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా కుటుంబాల సామాజిక ఆర్థికస్థితిని ఏఐ అంచనా వేయగలదా? లేదంటే సాధారణంగా చేపట్టే ఇంటింటి సర్వేలను భర్తీ చేయగలదా? అనే అంశాన్ని ప్రయోగాత్మకంగా తొలి దశలో పరిశీలించారు. ఈ క్రమంలోనే ఇంటింటి సర్వేల కంటే ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్ వ్యవస్థ - మిగతా3లో

# భూముల భద్రతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

మూడేళ్ల క్రితం సీఎం చంద్రబాబును నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని... ఆ అక్రమ అరెస్ట్ జరిగి సెప్టెంబర్ 9కి సరిగ్గా మూడేళ్లు అయిందంటూ నాటి సంగతులను ఆవేదనతో ప్రస్తావించారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా నాడు జరిగిన అంశాలను బహిరంగ సభలో గుర్తు చేసుకున్నారు. నంద్యాలలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన సమయంలో మూడేళ్ల క్రితం సెప్టెంబరు 9న అర్ధరాత్రి వచ్చి తనను అరెస్టు చేస్తామని చెప్పారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఏ తప్పు చేయకపోయినా అర్ధరాత్రి పూట తనను అరెస్టు చేశారని తెలిపారు. తనపై ఉన్న ఆరోపణలు ఏమిటని ప్రశ్నిస్తే.. అరెస్టు చేసిన తర్వాత చెబుతామని చెప్పారని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన తనను ఉన్నపళంగా అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారని పేర్కొన్నారు. తన జీవితంలో ఎన్నడూ ఊహించని ఆ సంఘటన ఓ దుర్మార్గమైన వ్యక్తి ఆలోచనల వల్ల జరిగిందని వ్యాఖ్యానించారు. తాను 48 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, 31 ఏళ్ల క్రితమే తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని చంద్రబాబు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని, పేద ప్రజలకు, తెలుగు జాతికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానని తెలిపారు. తనపై అనేకమంది ఆరోపణలు చేశారని, కోర్టులకు వెళ్లారని, అయితే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేకపోయారని చెప్పారు. అదే తన నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాజకీయాలపై కుటుంబం ఆధారపడకూడదనే ఉద్దేశంతో 36 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాన్ని ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో కుటుంబ వ్యాపారాన్ని తన సతీమణికి అప్పగించానన్నారు. తనకు ధన వ్యామోహం లేదని, తెలుగు జాతి బాగుండాలన్నదే నిరంతరం తన ఆలోచన అని స్పష్టం చేశారు. జైలులో ఉన్న సమయంలో తనకేం జరుగుతుందోనన్న ఆందోళనతో తెలుగు జాతి మొత్తం రోడ్లపైకి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. నేను జైల్లో ఉన్నప్పుడు నాకు సంఘీభావం తెలిపిన వారిని... నా గురించి ఆందోళన చెందిన వారిని జీవితాంతం గుర్తుంచుకుంటానని తెలిపారు. రాజమండ్రి




జైల్లో ఉన్న తనను కలిసేందుకు... సంఘీభావం తెలిపేందుకు కొందరు అడ్డుపడినా హైదరాబాద్‌లో టెకీలు సైతం ముందుకు వచ్చి నిరసనలు తెలిపారని సీఎం చంద్రబాబు చెప్పారు. దేశవిదేశాల్లోని తెలుగు వారంతా స్పందించారన్నారు. ఇక నాడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపిన మద్దతును ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. తనకు సంఘీభావం తెలిపేందుకు వస్తుంటే ఆయననూ అడ్డుకున్నారని చంద్రబాబు అన్నారు. అయినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పవన్ కల్యాణ్ తనకు సంఘీభావం తెలిపారని గుర్తుచేశారు. గత పాలకులు పెట్టిన కేసులను కోర్టులు కొట్టేశాయని, ఈడీ వంటి సంస్థలు కూడా ఇందులో ఏమీ లేదని తేల్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో అచ్చెన్నాయుడు వంటి నేతలను బలవంతంగా అరెస్టు చేసి వేధించారని, పవన్ కల్యాణ్ విశాఖ వెళ్లినప్పుడు ఆయన్ను అక్కడి నుంచి బలవంతంగా వెనక్కి పంపించారని అన్నారు. ఇలాంటి ఘటనలు గత పాలనలో ఎన్నో జరిగాయని సీఎం పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకారం తీర్చుకోవాలంటే ఒక్క నిమిషం చాలని చంద్రబాబు అన్నారు. కానీ తాను ఆ పని చేయలేదని స్పష్టం చేశారు. తాను సహనంగా... ఓపిగ్గా ఉంటానని వెల్లడించారు. గత పాలకులు అంతగా వేధించినా... ఏం చేయలేకపోతున్నానని చాలా మంది అనుకుంటారని.. కానీ అది తన విధానం కాదన్నారు. జగన్‌ను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చదువుకోవడానికి అమెరికా పంపిస్తే.. తిరుగుటపాలో వచ్చేశాడని స్వయంగా వైఎస్ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన కుమారుడిని ఎప్పుడూ ఏపీకి రానీయలేదని చంద్రబాబు అన్నారు. కొడుకుతో ఇబ్బందులు భరించలేక జగన్‌ను బెంగళూరులోనే ఉంచారని ఆయన తల్లి విజయమ్మ మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు చెప్పుకుని బాధపడ్డారని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేశారు.

# న్యాయపోరాటంలో డీఎస్సీ అభ్యర్థులు

**విజయవాడ :** మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కష్టాన్ని, పారదర్శకంగా జరిగిన నియామకాల ప్రక్రియను దెబ్బతీసేలా సాగుతున్న ఫేక్ ప్రచారాలపై ఇక కేవలం ప్రెస్ మీట్ల స్పష్టతలతో సరిపెట్టుకోవడం సాధ్యం కాదు. నిబంధనల ప్రకారం కష్టపడి మెరిట్ సాధించి ఉద్యోగాలు పొందిన టీచర్లు తమ కష్టాన్ని కించపరిచేలా సోషల్ మీడియా, కొన్ని మీడియా ఛానెళ్లలో జరుగుతున్న తప్పుడు దాడిపై నేరుగా న్యాయపోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చింది. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ తమ ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న వారిపై ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిగతంగా సివిల్, క్రిమినల్ పరువునష్టం కేసులు వేయడం ద్వారానే ఈ వికృత క్రీడకు అడ్డుకట్ట పడుతుంది. ఆరోపణలకు గురవుతున్న బాధిత ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఒక వేదికపైకి వచ్చి, రూ. కోట్ల పరిపరిహారాన్ని డిమాండ్ చేస్తూ క్రిమినల్ దావాలు దాఖలు చేయాలి. ఫేక్ స్కామ్ అంటూ కోర్టు పరిధిలో తేలని విషయాలను జడ్జిమెంట్లుగా ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, యూట్యూబర్లు, రాజకీయ నాయకులకు లీగల్ నోటీసులు పంపాలి. స్వయంగా కష్టపడి సాధించుకున్న ఉద్యోగాన్ని సవాలు చేస్తూ విచారణ పేరుతో మానసిక క్షోభకు గురిచేస్తున్న ప్రతి ఒక్కరినీ కోర్టు బోనులో నిలబెట్టినప్పుడే, బాధ్యతారాహిత్యంగా మాట్లాడే వారికి చట్టం పవర్ ఏంటో అర్థమవుతుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా ఇక ఎంతమాత్రం ఉపేక్షించే ధోరణిలో ఉండకూడదు. అధికారులు ప్రతిసారీ స్క్రీన్లపై ఆధారాలు చూపుతూ కేస్-టు-కేస్ ఓపికగా సమాధానాలు ఇచ్చినంత కాలం ఇచ్చారు. కానీ, ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ వ్యవస్థల పరువు తీయడమే లక్ష్యంగా కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్న వారిపై ప్రభుత్వమే స్వయంగా కేసులు నమోదు చేయాలి. ఫేక్ న్యూస్, డీఎస్సీ నియామకాల ప్రాసెస్‌పై ఎప్పటికప్పుడు వస్తున్న ఆరోపణలు, సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారాలు కేవలం ఒక వ్యవస్థను మాత్రమే కాకుండా, రాత్రింబవళ్లు కష్టపడి ఉద్యోగాలు సాధించిన వేలాదిమంది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కూడా దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే వివరణలు లేదా పత్రికా ప్రకటనలు కేవలం తాత్కాలిక సడలింపునిస్తాయే తప్ప, ఇలాంటి దుష్ప్రచారాలకు శాశ్వత ముగింపు పలకలేవు. చట్టం ఇచ్చిన రక్షణలను సద్వినియోగం చేసుకుంటూ, ఆధారాలు లేని తప్పుడు ప్రచారాలపై కఠినమైన చట్టపరమైన చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది. భారతీయ శిక్షాస్మృతి పరిధిలోని క్రిమినల్ నిబంధనల ప్రకారం కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించినందుకు క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. అంతేకాకుండా, సివిల్ కోర్టులలో కోట్ల రూపాయల పరువు నష్టం దావాలు వేయడం ద్వారా తప్పుడు ప్రచారం చేసేవారికి ఆర్థికపరమైన భయాన్ని కలిగించవచ్చు. సోషల్ మీడియా ద్వారా ఈ ప్రచారాలు జరుగుతున్నందున, సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం కింద కూడా ఫిర్యాదులు చేసి, ఆయా ఖాతాలను బ్లాక్ చేయించడంతో పాటు బాధ్యులపై సైబర్ కేసులు నమోదు చేయవచ్చు. ప్రభుత్వం , విద్యాశాఖ కేవలం ప్రేక్షక పాత్ర వహించకుండా, డిఫెన్సివ్‌గా సమాధానాలు ఇవ్వడంతో సరిపెట్టకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రభుత్వ యంత్రాంగం నిర్వహించే అధికారిక పరీక్షల పై అసత్యాలు వ్యాప్తి చేయడం ప్రభుత్వ ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి, సదరు ఉద్దేశపూర్వక దాడి వెనుక ఉన్న మూలాలను గుర్తించి, పోలీసు శాఖ ద్వారా సుమోటోగా కేసులు నమోదు చేయడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా డైరెక్ట్ క్రిమినల్ కంప్లైంట్ నమోదు చేయించడం ప్రభుత్వం వైపు నుంచి జరగాల్సి ఉంది. వివరణల కాలం ముగిసింది.. చట్టపరమైన చర్యల కాలం మొదలైంది అనే సంకేతం సమాజంలోకి వెళ్లాలి.

**చక్రపాణి రెడ్డి బూమ్ రాంగ్ అవుతుందా**

డీఎస్సీలో ఉద్యోగం సంపాదించి కుప్పంలో ఓ స్కూల్లో పని చేస్తున్నారు చక్రపాణి రెడ్డి. ఆయన మాజీ సైనికుడు, సెయిలింగ్ క్రీడాకారుడు కూడా. దేశ సేవ నుంచి రిటైరైన తర్వాత బీఈడీ పూర్తి చేసి ఉద్యోగం సంపాదించుకున్నారు. ఆయనతో రిపోర్టర్ అనుచితంగా ప్రవర్తించాడు. ఉపాధ్యాయ దినోత్సవం రోజే స్కూల్ కు వెళ్లి పిల్లల ముందే చొక్కా పట్టుకుని సర్టిఫికెట్లు చూపించాలని దౌర్జన్యం చేశాడు. ఇవన్నీ ఫోన్ లో రికార్డు అయ్యాయి. దాంతో పోలీసు కేసు నమోదు అయింది. ఇంత వరకూ బాగానే ఉన్నా.. చక్రపాణి రెడ్డిపై సాక్షి పేరుతో దౌర్జన్యం చేయడం మాత్రం ఓ వర్గంలో కలకలం రేపుతోంది. స్పోర్ట్స్ కోటా పేరుతో బీసీలపై దాడి చేస్తూ వచ్చారు ఇప్పటి వరకూ. అయితే రెడ్డి వర్గాన్ని కూడా వదలడం లేదని కుప్పం టీచర్ ఉదంతంతో క్లారిటీ వచ్చింది. ఓసీల్లో ఉండి ఉద్యోగం తెచ్చుకోవడం ఎంత ఆ వర్గంలో ఉండే వారికి తెలుసు. మాజీ సైనికుడు అయిన చక్రపాణి రెడ్డికి ఉద్యోగం వస్తే ఆయనను అవమానించడమే కాదు.. సాక్షిలోనూ తప్పుడు ప్రచారం చేశారు. ఈ అంశం రెడ్డి వర్గంలోనూ చర్చకు వస్తోంది. మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇటీవల వెలిగొండ వేదికపై జగన్ ను మూర్ఖుడని తిట్టారు. ఇలాంటివి చేయాలని జగన్ రెడ్డి చెప్పరు కానీ ఆయన నైజానికి తగ్గట్లే జరుగుతాయి. ఆయన కు అవి ఇష్టం కాబట్టి సజ్జల చేయిస్తారు. దాని వల్ల ఎంత నష్టం జరుగుతుందో చెప్పడం కష్టం. మాగుంట మాట్లాడిన మాటల కన్నా.. కుప్పం టీచర్ చక్రపాణి రెడ్డి ఆవేదన .. వైసీపీకి ఊహించని నష్టం చేయబోతోంది.

# పార్టీల పేర్లతో ఐడీలు తీవ్రమైన ఈగో పోరు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వ విధానాలు, విజయాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుపడుతున్న ప్రధాన శక్తి ప్రతిపక్షం కంటే కూడా ఇరు పార్టీల సానుభూతిపరులుగా సోషల్ మీడియాలో చెలామణి అవుతున్నవారే. అనడంలో ఎలాంటి సందేహం లేదు. క్షేత్రస్థాయిలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పొత్తు ధర్మాన్ని పాటించి పాలనపై దృష్టి సారిస్తుంటే, సోషల్ మీడియాలో ఇరు పార్టీల పేర్లతో తిరిగే ఐడీలు తీవ్రమైన ఈగో పోరుతో కూటమి స్ఫూర్తికే ఘోరమైన విఘాతం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా సినీ హీరోల అభిమానుల మధ్య ఉండే పాత కక్షలు, వ్యక్తిగత ఆధిపత్య పోరును రాజకీయాలకు రుద్ది, పరస్పరం పార్టీ అధినేతలను, వారి కుటుంబ సభ్యులను అసభ్యకరంగా దూషించుకునే స్థాయికి దిగజారిపోతున్నారు. సాధారణంగా ఏ రాజకీయ పార్టీకైనా సోషల్ మీడియా విభాగం లేదా సానుభూతిపరులు అనేది ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే డిజిటల్ సైన్యంలా పనిచేయాలి. అయితే ఈ రెండు పార్టీల సోషల్ మీడియా అతివాదులు మాత్రం ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలను పక్కనబెట్టి.. పరస్పరం చురకలు వేసుకోవడానికి, ఎన్టీఆర్ లేదా చిరంజీవి వంటి దిగ్గజాల పేర్లను లాగి బురద చల్లుకోవడానికే సమయాన్ని వెచ్చిస్తున్నారు. అసలైన ప్రాధాన్యతలను విడిచిపెట్టి



వ్యక్తిగత ద్వేషాన్ని ప్రచారం చేసే వీరు ఎంతమాత్రం పార్టీ సానుభూతిపరులు అనిపించుకోరు, పైగా ప్రత్యర్థి పార్టీ వైఎస్ఆర్‌సీపీకి అయాచితంగా పొలిటికల్ అడ్వాంటేజ్‌ను ప్లేట్‌లో పెట్టి ఇస్తున్నారు. వైసీపీ అమలు చేస్తున్న ఫేక్ నెరేటివ్‌లు, ప్రభుత్వ విధానాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను సంయుక్తంగా తిప్పికొట్టాల్సిన సమయంలో.. ఈ రెండు వర్గాలు ఒకరి శాఖల్లోని లోపాలను మరొకరు వెతికి నెట్‌లో రచ్చకెక్కడం కూటమి ప్రభుత్వ పరువు తీస్తోంది. ఇటు టీడీపీ శ్రేణులు, అటు జనసేన సైనికులు పరస్పరం డిపార్ట్‌మెంట్ వ్యాఖ్యలపై కౌంటర్లు ఇచ్చుకోవడం వల్ల ప్రజల్లోకి ప్రభుత్వంలో సమన్వయం లేదు అనే తీవ్ర ప్రతికూల సంకేతాలు వెళ్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ కీలక సమయంలో, ప్రయివేటు అకౌంట్ల నుంచి జరిగే ఈ విపరీతమైన ఈగో వార్ రాజకీయంగా కూటమి పునాదులకే ఎసరు పెట్టే ప్రమాదం ఉంది. దీన్ని ఆసరా చేసుకుని వైసీపీ సోషల్ మీడియా టీడీపీ, జనసేన పేరుతో ఫేక్ అకౌంట్లను రంగంలోకి తెచ్చి మరింతగా వివాదాలను పెంచుతోంది. ఈ పరిస్థితికి చెక్ పెట్టాలంటే కేవలం హెచ్చరికలు, హితవులతో సరిపెట్టుకుంటే లాభం లేదు. ఇరు పార్టీల నాయకత్వాలు సీరియస్‌గా స్పందించి, తమ అధికారిక సోషల్ మీడియా వింగ్‌ల ద్వారా క్రమశిక్షణను కఠినంగా అమలు చేయాల్సి ఉంది. హద్దులు దాటి పరస్పర అధినేతలను, కుటుంబ సభ్యులను అసభ్యకరంగా దూషిస్తున్న ఐడీలను గుర్తించి, వారు సొంత కేడర్ అయినా సరే సైబర్ పోలీసుల ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదా పార్టీల నుంచి బహిరంగంగా దూరం పెట్టడం చేయాలి. పార్టీ ఆత్మగౌరవం కంటే కూటమి బంధం, ప్రభుత్వ స్థిరత్వమే ముఖ్యమని ఇరు అధినేతలు కేడర్‌కు గట్టిగా స్పష్టం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఉమ్మడి రాజకీయ ప్రత్యర్థి వైఎస్ఆర్‌సీపీపై పోరాడటాన్ని మర్చిపోయి, తమలో తామే సోషల్ మీడియాలో కొట్టు చావడం అనేది కూటమి ఐక్యతకు కన్పించని శత్రువులా మారింది.

## ప్రభుత్వ పథకాల అర్హులను ఇట్టే గుర్తించొచ్చు

-మొదటిపేజీ తరువాయి

మెరుగైన ఫలితాలను ఇస్తుందని ప్రాథమికంగా వెల్లడైంది. తద్వారా ప్రభుత్వానికి సమయం కూడా ఆదా అవుతుందనే విషయం ప్రాథమికంగా తేలింది. ఈ క్రమంలోనే ఇందుకు సంబంధించిన ఫలితాలను సీఎం చంద్రబాబుతో పాటు ఉన్నతాధికారులకు ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రక్రియలో సుమారు 15 ప్రభుత్వ డేటా సెట్‌లను ఉపయోగించామని వాద్వానీ స్కూల్ ఆఫ్ ఏఐ అండ్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్ డీన్ ప్రొఫెసర్ నితిన్ సక్సేనా తెలిపారు. తద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థికస్థితిని అంచనా వేసి, వాటిని నిర్దిష్ట వర్గాలుగా విభజించేలా 'ఫ్యామిలీ స్కోర్' వ్యవస్థ పని చేస్తుందని నితిన్ సక్సేనా వివరించారు.

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సవాళ్లతో పాటు అర్హులైన కుటుంబాలను గుర్తించడంలో 'ఫ్యామిలీ స్కోర్' సహాయపడుతుందని ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనీంద్ర అగర్వాల్ పేర్కొన్నారు. ప్రాథమిక ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని చెప్పారు. తద్వారా డబ్బు, సమయం ఆదా అవుతుందనే విషయాన్ని ఇవి సూచిస్తున్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ సహకారంతో పౌరుల ప్రయోజనం కోసం ఏఐని పారదర్శకంగా, విశ్వసనీయంగా ఎలా ఉపయోగించవచ్చో ఇది నిరూపిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐరావత్ రీసెర్చ్ ఫౌండేషన్ సీఈవో మనీశ్? శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఐఐటీ కాన్పూర్ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వ్యవస్థను సీఎం చంద్రబాబుతో పాటు ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు రవాణా సౌకర్యాలేంటి?

-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి రవాణా సౌకర్యాలు కల్పించారు, ఏయే సమయాల్లో బస్సులు తిప్పుతున్నారు, ఎన్ని విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి, ఆయా సమయాలకు తగ్గట్టు రవాణా సౌకర్యం ఉందా తదితర వివరాలను తమ ముందు ఉంచాలని ఆదేశించింది.

**విచారణ వాయిదా వేసిన కోర్టు**

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సివిల్, వాణిజ్య కార్యకలాపాలను నిలిపివేస్తూ భోగాపురం అంతర్జాతీయ విమాశ్రయం నుంచి కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్‌ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు.

**ప్రయాణికుల ఇబ్బందులు**

వారి తరఫున న్యాయవాది వి.లక్ష్మీహరీశ్ వాదనలు వినిపిస్తూ భోగాపురం విమానాశ్రయం చేరుకోవడానికి పెద్ద సమస్యగా ఉందన్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది అన్నారు. బస్సుల సౌకర్యం లేదన్నారు. ఒకసారిగా విశాఖ విమానాశ్రయం నుంచి కార్యకలాపాలను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం భోగాపురం విమానాశ్రయానికి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలేమిటో చెప్పాలని ఏజీని ప్రశ్నించింది.

**ప్రభుత్వ వివరణకు కోర్టు సూటి ప్రశ్న**

రాష్ట్రప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ సాధారణ రవాణా బస్సుల సౌకర్యంతో పాటు అదనంగా 20 ఎలక్ట్రికల్ బస్సులు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నడుస్తున్నాయన్నారు. కార్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాదనలపై ధర్మాసనం స్పందిస్తూ రాత్రి ఏడు గంటల తర్వాత విమానాలు రాకపోకలు సాగించడం లేదా అని ప్రశ్నించింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బస్సులు సరిపోవేమోనని అభిప్రాయపడింది. విమానాల రాకపోకల సమయం, ఆ సమయాల్లో కల్పించిన రవాణా సౌకర్యాలేమిటో కోర్టుకు తెలియజేయాలంటూ విచారణను వాయిదా వేసింది.

## స్థానిక ఎన్నికల్లో గట్టిగా నిలబడాలి

-మొదటిపేజీ తరువాయి

పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది సెప్టెంబరు లేదా అక్టోబరు నుంచి తన పాదయాత్ర ప్రారంభమవుతుందని వైయస్ జగన్ తెలిపారు. పర్చూరు నియోజకవర్గం మీదుగా కూడా పాదయాత్ర సాగుతుందని చెప్పారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలన, చంద్రబాబు రెండున్నరేళ్ల పాలన మధ్య తేడాపై ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోందని వైయస్ జగన్ అన్నారు. ప్రతి కార్యకర్త సగర్వంగా ప్రజల ముందుకు వెళ్లి తమ ప్రభుత్వ పాలన గురించి చెప్పుకోగలిగేలా పాలన సాగించామని తెలిపారు. మ్యానిఫెస్టోకు ఒక అర్థం తీసుకొచ్చి 99 శాతం హామీలను అమలు చేసిన చరిత్ర వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వానిదని చెప్పారు. మ్యానిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి ప్రతి మాటకు కట్టుబడి పనిచేశామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోతో పాటు ప్రతి ఇంటికీ బాండ్లు పంపి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రతి ఏటా బడ్జెట్ సమయంలోనే పథకాలు, కార్యక్రమాల క్యాలెండర్‌ను ప్రకటించి అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదని వైయస్ జగన్ అన్నారు. వ్యవస్థలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్, ప్రతి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ఇంటి గడప వద్దకే తీసుకెళ్లామని చెప్పారు. రైతులు, పిల్లలు, మహిళలు, పేదలకు అందించే పథకాలను లంచాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా అమలు చేశామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు--నేడు ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివద్ధి చేశామని వైయస్ జగన్ తెలిపారు. మూడో తరగతి నుంచే టోఫెల్ శిక్షణ, ఆరో తరగతి నుంచి డిజిటల్ బోర్డులు, బైలింగ్వల్ టెక్స్‌ట్‌బుక్స్, ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామని చెప్పారు. ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్ల సంఖ్యను 1,000 నుంచి 3,300కు పెంచామని, రూ.25 లక్షల వరకు వైద్యం అందించేలా పథకాన్ని విస్తరించామని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్, నాడు--నేడు ద్వారా ఆస్పత్రుల అభివద్ధి, ఫ్యామిలీ డాక్టర్ విధానం తీసుకొచ్చామని చెప్పారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంతకాలతో ప్రతి ఇంటికీ బాండ్లు పంపి అనేక హామీలు ఇచ్చారని వైయస్ జగన్ అన్నారు. అమ్మ ఒడి, ఆడబిడ్డ నిధి, రైతులకు ఆర్థిక సాయం, చేయూత, నిరుద్యోగ భతి వంటి పథకాల పేరుతో భారీగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేదని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికలు కార్యకర్తల ఎన్నికలని వైయస్ జగన్ అన్నారు. ప్రజలకు కార్యకర్తలు అండగా నిలుస్తారని, వారికి పార్టీ తోడుగా నిలవాలని చెప్పారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయోగం వంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, వాటిపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం భవిష్యత్ సాధారణ ఎన్నికల్లో వ్యక్తమవుతుందని తెలిపారు. పాలకుడు మంచి పనులు చేసి వాటిని ప్రజలకు చూపించి ఓట్లు అడగాలని, అప్పుడు ప్రజలు ఆదరిస్తారని వైయస్ జగన్ అన్నారు. అబద్ధాలు, దౌర్జన్యాలతో ఎల్లవేళలా పాలన సాగించలేరని స్పష్టం చేశారు. జరగబోయే కురుక్షేత్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలబడి గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## సింహపురిలో రియల్ జోరు

**నెల్లూరు :** నెల్లూరు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొత్త దారిలో వెళ్తోంది. నగర పరిధిలోని కీలకమైన మినీ బైపాస్ రోడ్డు, కృష్ణపట్నం పోర్ట్ కనెక్టివిటీ రహదారుల పొడవునా సెమీ-లగ్జరీ అపార్ట్‌మెంట్లు, ఆధునిక కమర్షియల్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలు భారీగా పుంజుకున్నాయి. జాతీయ రహదారి కి, పోర్ట్ రవాణా కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతాలు నివాస , వ్యాపార అవసరాలకు అనువుగా మారడంతో డెవలపర్లు సరికొత్త ప్రాజెక్టులతో ముందుకు వస్తున్నారు. కృష్ణపట్నం పోర్ట్ ఆధారిత లాజిస్టిక్స్, షిప్పింగ్ సంస్థలు, మైనింగ్ , మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ రంగాలు శరవేగంగా విస్తరిస్తుండటంతో నెల్లూరు నగరంలో ఆయా కంపెనీల అధికారులు, ఇంజనీర్ల నివాస అవసరాలు పెరిగాయి. దీనికి తోడు మెరుగైన అద్దె ఆదాయం వస్తుండటంతో విదేశాల్లో ఉండే నెల్లూరు జిల్లావాసులు తమ పెట్టుబడులను మినీ బైపాస్ పరిసరాల్లోని సెమీ-లగ్జరీ ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీలపై కేంద్రీకరిస్తున్నారు. సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావిస్తూ ముందస్తుగానే అపార్ట్‌మెంట్లను బుక్ చేసుకుంటున్నారు.

# రాష్ట్రస్థాయి చెస్‌లో వేంపల్లి చైతన్య విద్యార్థిని సత్తా

**-అండర్--16లో ఒకసారి 3వ ర్యాంక్..**
**మరోసారి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం**
**-తలారి తనుశ్రీకి చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి**
**అభినందనలు.. నగదు బహుమతి**

**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

రాష్ట్రస్థాయి చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్లలో వేంపల్లి చైతన్య హైస్కూల్ విద్యార్థిని తలారి తనుశ్రీ వరుస విజయాలతో ప్రతిభ చాటింది. ఆగస్టు 3న రాజమండ్రిలో జరిగిన అండర్--16 మూడో చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన తనుశ్రీ, సెప్టెంబరు 6న తిరుపతిలో జరిగిన అండర్--16 ఐదో చెస్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి సత్తా చాటింది.ఈ సందర్భంగా చైతన్య హైస్కూల్ చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి విద్యార్థిని తనుశ్రీని అభినందించి నగదు బహుమతి అందజేశారు. చిన్న వయస్సులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకుని, నిరంతర సాధనతో రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. రాబోయే ర్యాంకింగ్ టోర్నమెంట్లలోనూ ఇదే పట్టుదలతో రాణించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందిస్తాయని చక్రపాణి రెడ్డి తెలిపారు. తనుశ్రీ విజయానికి ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులతో పాటు శిక్షణ అందించిన చెస్ కోచ్‌లు, ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్రమాల్లోనూ రాణించేలా పాఠశాల తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన వేదిక కల్పించడం పాఠశాల ప్రధాన లక్ష్యమన్నారు. తనుశ్రీ సాధించిన వరుస విజయాలపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# ఐటీఐ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

**-ఐటీఐ కోర్సుతో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు**
**-తులసి రెడ్డి**

**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

ఐటీఐ కోర్సు సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు వరం లాంటిదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లిలో స్వర్గీయ కందుల ఓబుల్‌రెడ్డి ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసాదరావు అధ్యక్షతన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తులసి రెడ్డితో పాటు కడప కేఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, వేంపల్లి సీఐ నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగానికి నైపుణ్యం కలిగిన కార్మికుల అవసరాన్ని గుర్తించి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఐటీఐలను ఏర్పాటు చేశారని తెలిపారు.ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు రైల్వే, బీహెచ్‌ఈఎల్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, డీఆర్‌డీవో తదితర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. టాటా మోటార్స్, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టీ వంటి ప్రైవేటు సంస్థల్లోనూ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్, ఏసీ మెకానిక్‌గా స్వయం ఉపాధి పొందే అవకాశం కూడా ఉందన్నారు. ఐటీఐ పూర్తి చేసిన వారు పాలిటెక్నిక్‌లో ద్వితీయ సంవత్సరంలో చేరవచ్చని తెలిపారు.వేంపల్లిలో కందుల కుటుంబీకులు అందరికీ అందుబాటులో ఉండేలా ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ ప్రాంత విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తులసి రెడ్డి సూచించారు.కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# నిరీషారెడ్డి జన్మదిన వేడుకల్లో తులసిరెడ్డి

**-రెండు వృద్ధాశ్రమాల్లో అల్పాహారం ఏర్పాటు**

**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

వేంపల్లెకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మనవరాలు కుమారి తోపిరెడ్డి నిరీషారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నిరీషారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వేంపల్లి పాత గండి రోడ్డులోని నాగమ్మనగర్‌లో ఉన్న మదర్ థెరిసా వృద్ధుల, అనాథ పిల్లల ఆశ్రమంలో, అలాగే రాజీవ్‌నగర్ కాలనీలోని అమ్మ వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని పేర్కొన్నారు. మనవరాలు నిరీషారెడ్డి జన్మదినం సందర్భంగా రెండు వృద్ధాశ్రమాల్లో అల్పాహారం ఏర్పాటు చేసిన తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో రవీంద్రనాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు పవన్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, దేవిప్రియాంక, అనిల్‌కుమార్‌రెడ్డి, షణ్ముఖరెడ్డి, వేదిక్‌రెడ్డి, సరయు, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆల్ఫాన్స్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.





# గండి ఆలయ నిత్య అన్నదానానికి రూ.25 వేల విరాళం

**-దాత దంపతులకు ప్రత్యేక దర్శనం.. తీర్థప్రసాదాలు అందజేత**

**గండి సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

ప్రసిద్ధ గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి ప్రొద్దుటూరు వాస్తవ్యులు వై. నాగభూషణం, ధర్మపత్ని రమాదేవి దంపతులు రూ.25 వేల విరాళాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. స్కానర్ ద్వారా అందజేసిన విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి స్వీకరించారు.ఈ సందర్భంగా దాత దంపతులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నిత్య అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించిన నాగభూషణం, రమాదేవి దంపతులకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సేవలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు.



# విద్యార్థులకు హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన

**కదిలించే వార్త మామిళ్లపల్లి, సెప్టెంబర్ 9:**

కనగానపల్లి మండలం మామిళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనలతో శక్తి మైత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్‌ఈడీ వ్యాన్ ద్వారా విద్యార్థులకు హెచ్‌ఐవి ఎలా సంక్రమిస్తుంది, ఏ విధంగా సంక్రమించదు, హెచ్‌ఐవి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, ఏఆర్‌టీ మందుల కేంద్రాలు, చికిత్సకు సంబంధించిన గోప్యత వంటి అంశాలను వివరించారు. అలాగే హెచ్‌ఐవి పట్ల సమాజంలో ఉన్న అపోహలు, వివక్షను నివారించాల్సిన అవసరం, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సుఖవ్యాధులు, క్షయ (టీబీ), హెచ్‌ఐవి చికిత్సకు సంబంధించిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవసరమైన సమాచారం, సలహాలు, సేవల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097ను వినియోగించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం--2017లోని ముఖ్యమైన అంశాలపై కూడా విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఐవి పట్ల భయం, అపోహలకు తావివ్వకుండా తమ సందేహాలను ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, విశ్వసనీయ వ్యక్తులతో ధైర్యంగా చర్చించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవి ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి గౌరవం, సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్నేహలత, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, వంశీ గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అక్షరాస్యత దినోత్సవ వారోత్సవాలులి

**పులివెందుల రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 9**

పులివెందుల ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు అధ్యక్షతన అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా వివిధ కార్యక్రమాలలో భాగంగా అక్షరాస్యత ప్రతి ఒక్కరి హక్కు అని నేను విశ్వసిస్తున్నాను. చదువు విలువను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తాను. నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు నా వంతు కృషి చేస్తాను.పిల్లలు, పెద్దలు అందరూ చదువుకునేలాప్రోత్సహిస్తాను.విద్య ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడతాను.అందరికీ విద్య -- అందరికీ జ్ఞానం అనే లక్ష్యంతో ముందుకు సాగుతాను అని కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# కమల్ అమృత్ వాణి-253

అనుభవో గురుః శ్రేష్ఠో గ్రంథేభ్యో?పి విశిష్యతే ।
పతిత్వా యః పునః తిష్ఠేత్ స జీవనమవాప్నుయాత్ ॥

తాత్పర్యం.
పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయి.అనుభవం ఆ జ్ఞానానికి జీవం పోస్తుంది. జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటనమనకు ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుంది.విజయం మనకు ఆనందాన్ని ఇస్తే,వైఫల్యం మనకు జాగ్రత్తను నేర్పుతుంది.
పడిపోవడం ఓటమి కాదు,పడిన తర్వాత తిరిగి నిలబడకపోవడమే నిజమైన ఓటమి. అనుభవాలను పాఠాలుగా మార్చుకున్నవాడే జీవితంలో ఎదుగుతాడు.



**-కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

**-డిజిటల్ ఈ-పంట నమోదు తప్పనిసరి**
**- వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి**





**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

రైతులందరూ తప్పనిసరిగా డిజిటల్ ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఈ. బాలగంగాధర్ రెడ్డి సూచించారు. బుధవారం వేంపల్లి మండలం ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లి గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల సాగులో జాగ్రత్తలు పాటించాలన్నారు. చౌడు భూముల్లో వరి పంట ఎదుగుదల తగ్గడం, పిలకలు తగ్గడం, ఆకుల కొనలు ఎర్రబారడం వంటి సమస్యలు తలెత్తుతున్నందున భూమిలోని చౌడు తీవ్రతను బట్టి ఎకరాకు 150 నుంచి 1,000 కిలోల వరకు జిప్సం వినియోగించాలని సూచించారు. జింక్ లోపం నివారణకు దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింక్ వేయాలని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం, పొడి వాతావరణం కారణంగా భూమిలోని లవణాల ప్రభావంతో పంట ఎదుగుదల తగ్గే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం పొడి వాతావరణం కారణంగా నల్లి పురుగు ఉధృతి పెరిగిందని, నివారణకు స్పైరోమెసిఫెన్ మందును లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున వినియోగించాలని సూచించారు. పంట సాగులో నీటిని పొదుపుగా వినియోగించాలని, వ్యవసాయ, వాతావరణ శాఖల సూచనలు పాటించాలని కోరారు. మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వినియోగించాలని, బీడు భూముల్లో స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను సందర్శించి, పంటల్లో చీడపీడలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు క్లుప్తంగా వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంటలను సంరక్షించుకోవాలని బాలగంగాధర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాయక చవితి వేడుకలకు డీజేలకు అనుమతి లేదు.

**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**
**-ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలి**
**-పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్**





**పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 09:**

వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డీఎస్పీ మురళీ నాయక్ విజ్ఞప్తి చేశారు.పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తనూజతో కలిసి ఆయన పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు కీలక ఆదేశాలు,సూచనలు జారీ చేశారు.వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా గణేష్ ఉత్సవ పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకుని,సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు పొందాలన్నారు.మండపాల వద్ద విద్యుత్ వైరింగ్,అగ్నిప్రమాద నివారణ భద్రతా చర్యలు పక్కాగా చేపట్టాలని అత్యవసర వాహనాల (అంబులెన్స్,ఫైర్ ఇంజిన్ వంటివి) రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మార్గాలను ఖాళీగా ఉంచాలన్నారు.నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు.నిబంధనలను ఉల్లంఘించి డీజేలను వినియోగిస్తే బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేడుకల సమయంలో మద్యం సేవించడం,గొడవలు సృష్టించడం లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నిమజ్జనం,ఊరేగింపు నిర్వహించే సమయం,మార్గాల వివరాలను నిర్వాహకులు ముందుగానే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు,మున్సిపల్ సిబ్బందితో పాటు వివిధ మతాల పెద్దలు,గణేష్ మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరహర పుత్రునికి ప్రత్యేక పూజలు

-పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 9



పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. శ్రావణమాసం బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు



కదిలించే వార్త, బత్తలపల్లి, సెప్టెంబర్ 9:



బత్తలపల్లి మండల స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ చైర్మన్‌గా, తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా మీడియా విభాగం నుంచి నెట్టెం మల్లికార్జున, మదనాపు శ్రీనివాసులు, జడ్పీటీసీ కోటి సుధా, ఎంపీడీవో క్రిష్టప్ప, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రమ్మలను నియమించారు. అలాగే రాజకీయ పార్టీల తరపున టీడీపీ నుంచి గోనుగుంట్ల ప్రవీణ్ కుమార్, జనసేన నుంచి పురంశెట్టి రవి, బీజేపీ నుంచి ఆకులేటి వీరనారప్ప, సీపీఐ నుంచి బండల వెంకటేష్, వైఎస్సార్‌సీపీ నుంచి ఈడిగ కాశప్పలను సభ్యులుగా నియమించారు. ఇదే విధంగా ఉప ఎంపీపీ పార్వతమ్మ, ఎంపీటీసీలు రామాంజనేయులు, ఆంజనేయులు, సుజాత, స్వయం సహాయక సంఘాల నాయకురాలు జొన్నలగడ్డ కళావతి, చౌక ధరల దుకాణం డీలర్ అవినేని ఝాన్సీ తదితరులను కమిటీ సభ్యులుగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై పర్యవేక్షణ, పరిశీలన, సమీక్ష నిర్వహించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

-ఏపీ ఎన్ జి జి ఓస్ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర జేపస

చైర్మన్ అలపర్తి విద్యాసాగర్



కడప- పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 9

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ మరియు ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ వైయస్సార్ కడప జిల్లా పర్యటనలో భాగంగా పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు మరియు సచివాలయ సిబ్బంది ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కడప నందు విద్యాసాగరని మర్యాదపూర్వకంగా కలసి సచివాలయ సిబ్బంది యొక్క సమస్యల విషయమై వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. సమస్య పరిష్కారానికి త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ హామీ ఇవ్వటం జరిగింది అనంతరం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు జరిగిన సభలో పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి, ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్, ఉపాధ్యక్షులు వై ప్రభు కుమార్, ఉపాధ్యక్షులు బి శంకరయ్య తదితరులు పెద్ద ఎత్తున ఉద్యోగులు మరియు స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది గంగయ్య , సుగుణాకర్, సుధీర్ రెడ్డి, శ్రీనివాసులు, శివకృష్ణ, గిరి భారీ ఎత్తున హాజరయ్యారు.

# ఘనంగా వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి 68వ జన్మదిన వేడుకలు



వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 09:

వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి జన్మదిన వేడుకలు ఈరోజు వేముల పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి, పీసీబీ మాజీ డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి, చల్లా వెంకటనారాయణ, నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలదండలు వేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరం ప్రారంభం







-యోగా నిత్య జీవన విధానంగా మారాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

-ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం

-ఆయుష్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.. రెండేళ్లలో రూ.435 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు

కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 09:

ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్‌పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ యోగా గురువు భీష్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, దాదాపు మూడున్నర దశాబ్దాలుగా యోగా సాధన చేస్తూ, ఎంతోమంది యోగా సాధకులను తీర్చిదిద్దుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న యోగా గురువు భీష్మయ్యను అభినందించారు. యోగ సాధన మందిరంలోకి అడుగుపెట్టగానే ఎంతో ప్రశాంతమైన అనుభూతి కలిగిందన్నారు. జ్ఞానం, కరుణ, అహింసకు ప్రతీకలైన గౌతమ బుద్ధుడు, స్వామి వివేకానందుల చిత్రాలు స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంత అద్భుతమైన యోగ సాధన మందిరాన్ని ఏర్పాటు చేసిన గాజుల సోమేశ్వర్ రెడ్డితో పాటు ఆయన మిత్రబృందానికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో యోగా, ప్రాణాయామం, ఆయుర్వేదం వంటి విధానాలకు వేల సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందిందని, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడంలో భారత్ కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు యోగాను అవలంబిస్తున్నాయని, యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చన్నారు. యోగా కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యోగాను ఇంటింటికీ తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో యోగ సాధనను విస్తరించేందుకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నామని చెప్పారు. ధర్మవరం పట్టణంలో ఇప్పటికే సుమారు 13 యోగా కేంద్రాలు పనిచేస్తున్నాయని, యోగా సాధకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

-ఆయుష్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. 2014 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ రంగానికి సుమారు రూ.109 కోట్లు ఖర్చు కాగా, 2024 తర్వాత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో రెండు సంవత్సరాల్లో సుమారు రూ.435 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. అనేక ఆయుష్ డిస్పెన్సరీలను ఆధునీకరించడంతో పాటు 150 కొత్త డిస్పెన్సరీలను ప్రారంభించామని తెలిపారు. ధర్మవరం ప్రాంతానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. గుంటూరు సమీపంలో రూ.100 కోట్లతో సెంట్రల్ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ యోగా అండ్ నేచురోపతి ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలో నిర్మాణ ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు.

-ముందస్తు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి, వాటిని నివారించే ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. యోగా, ప్రాణాయామం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రజలు అలవర్చుకుంటే అనారోగ్య సమస్యలు తగ్గడంతో పాటు ప్రభుత్వంపై వైద్య వ్యయ భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. మన చుట్టూ సహజంగా లభించే అశ్వగంధ, తిప్పతీగ, మునగాకు, ఉసిరి వంటి ఔషధ మొక్కల ప్రాధాన్యతను ప్రజలు గుర్తించాలని మంత్రి సూచించారు. ఔషధ మొక్కల సాగును రైతుల్లో ప్రోత్సహిస్తున్నామని, ఆరోగ్య పరిరక్షణతో పాటు భవిష్యత్తులో ఈ రంగం ద్వారా రైతులకు మంచి ఆదాయ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు.

-ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

2047 నాటికి వికసిత్ భారత్, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఈ లక్ష్య సాధనలో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. “ఆరోగ్యం ఉంటేనే సంపద, సంతోషం ఉంటాయి. యోగా కేవలం వ్యాయామం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి” అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, సత్యసాయి జిల్లా క్రీడల అధికారి కిషోర్, సత్రసాల ప్రసన్నకుమార్, బంధనాతం సూర్యప్రకాష్, ఓంశాంతి సిస్టర్ రాధమ్మ, కట్టా రవికుమార్, కోనాపురం సాయిప్రసాద్, ఈశ్వరయ్య, పవన్ నాయక్, యోగా గురువులు, యోగా సాధకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం.

-భాగవతం ఒక మోక్ష శాస్త్రం.

- పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య చైతన్య దీపికలు.

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

తొండూరు. కదిలించే వార్త సెప్టెంబర్ 9





పురాణ ఇతిహాసాలు మన సమాజానికి దిక్సూచికలని, నిత్య చైతన్య దీపికలని, భాగవతం ఒక మోక్ష శాస్త్రం అని,భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో తొండూరు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో భాగవత సప్తాహ పఠన యజ్ఞము ఆధ్యాత్మిక శోభతో జరుగుతూ ఉంది. చివరి రోజైన బుధవారం రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ఒక నీతి శాస్త్రం కాగా, మహాభాగవతం ఒక మోక్ష శాస్త్రము అని అన్నారు. 12 స్కందాలతో,335 అధ్యాయాలతో 18 వేల శ్లోకాలతో వ్యాసమహర్షి సంస్కృతంలో మహాభారతాన్ని రచించగా,దానిని తెలుగులో ఆంధ్రీకరించి సహజకవి బమ్మెర పోతనామాత్యుడు తెలుగువారికి అందించారు.ఇది తెలుగు వారికి లభించిన గొప్ప వారసత్వపు ఆధ్యాత్మిక ఆస్తి. శ్రీ మహావిష్ణువు దశావతారాల వర్ణనా వైభవమే భాగవతం. ప్రహ్లాదుడు, ధృవుడు, ముచి కుందుడు,అంబరీషుడు, కుచేలుడు మొదలగు భాగవతోత్తముల గాధల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్ష శాస్త్రం.భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో వారం రోజులపాటు పటించినా,ఆలకించినా,నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.కలియుగ ఆరంభంలో పవిత్ర గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు తొలిసారిగా భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. తత్ ఫలితంగా పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అటువంటి పవిత్రమైన కార్యక్రమాన్ని పులివెందుల భాగవత భక్త సమాజం తొండూరుమండల కేంద్రంలో నిర్వహించడం అభినందనీయమని తులసి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు శివ మోహన్ రెడ్డి, సీనియర్ రాజకీయ నాయకులు కృష్ణం గారి పల్లి భాస్కర్ రెడ్డి, పులివెందుల భాగవత భక్త సమాజం అధ్యక్షులు చిన్న శివారెడ్డి,ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి, సమన్వయకర్త గంగిరెడ్డి, కార్యనిర్వాకులు నారాయణరెడ్డి, కార్యదర్శి రంగనాథం, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్త బి. గంగిరెడ్డి, దాతలు బూచుపల్లి గంగిరెడ్డి,జయమ్మ,బూచుపల్లి బాల నారాయణరెడ్డి, భాగవతులు ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు గృహోపకరణాలు హోమ్ నీడ్స్ పంపిణీ.





-నిరంతర కృషీవలుడు, సాయిసేవకుడు కుప్పాల సుబ్బరాయుడు చిరస్మరణీయుడు.

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 9

స్నేహశీలి, సహృదయుడు, కార్యదక్షుడు, నిరంతర కృషివలుడు, సాయిసేవకుడు స్వర్గీయ కుప్పాల సుబ్బరాయుడు మంచి మనసున్న వ్యక్తిగా, సమాజ సేవ, దైవసేవాకార్యక్రమాల్లో చురుగ్గా పనిచేసి, అందరి హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం పొందారని, ఆయన లేని లోటు పూడ్చడం కుప్పాల కుటుంబలో కష్టసాధ్యమని, పార్నపల్లి రోడ్డులోని షిర్డీసాయిబాబా గుడి వ్యవస్థాపకునిగా, ఆయిల్ మిల్ వ్యాపార రంగంలో, విద్యాసంస్థ ఏర్పాటు తదితర అన్ని రంగాలలో గణనీయమైన కృషిచేసి కుటుంబ ఔన్నత్యానికి కారకులయ్యారని, ఆయన ఆత్మకు శాంతి చేకూరేలా వారికుటుంబసభ్యులు దివ్యాంగులకు చేయూతన శీదించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి తెలిపారు.పులివెందుల పట్టణంలోని లక్ష్మీ థియేటర్ ఎదురుగా ఉన్న ఆయిల్ మిల్, ఎంఆర్ఎఫ్ టైర్స్ యజమాని స్వర్గీయ కుప్పాల సుబ్బరాయుడు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని వారికుటుంబసభ్యుల సహకారంతో స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒక సంస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కుప్పాల శ్రీరామ్, వారి కోడలు యూరో కిడ్స్ ప్లేస్కూల్ డైరెక్టర్ శ్వేత తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మ శాంతి కొరకు మౌనం పాటించారు. అనంతరం ఆయన కుమారుడు సాయికుమార్, శ్వేత దంపతులు సమకూర్చిన గృహోపకరణాలు దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కుప్పాల కుటుంబ సభ్యుల సేవాస్ఫూర్తిని దివ్యాంగులు అభినం దించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యవర్గ సభ్యుడు బలిజపల్లె గంగిరెడ్డి, ఆయిల్ మిల్ ఓనర్ శ్రీరామ సుబ్బయ్య, యూరో కిడ్స్ విజ్ డమ్ వ్యాలీ కార్పొరేట్ స్కూల్ డైరెక్టర్ శ్వేత, కాంట్రాక్టర్ రెంటాల వెంకట రమేష్, మేడిశెట్టి రమేష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో వరుస చోరీలకు పాల్పడిన ముఠా అరెస్ట్







-7 ఆలయ చోరీ కేసులను ఛేదించిన ధర్మవరం సబ్ డివిజన్ పోలీసులు

కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 9:

ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని ఆలయాల్లో వరుసగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు ఛేదించారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.20,35,300 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం ధర్మవరంలోని డీఎస్పీ కార్యాలయంలో ధర్మవరం డీఎస్పీ బి.వి. జగన్నాథ రాజుతో కలిసి ఎస్పీ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ధర్మవరం రూరల్, బత్తలపల్లి, కనగానపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన వరుస ఆలయ చోరీ కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. డీఎస్పీ పర్యవేక్షణలో ధర్మవరం రూరల్ సీఐ ఎన్. ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ధర్మవరం రూరల్ ఎస్ఐ జె. రాజశేఖర్, చెన్నేకొత్తపల్లి ఎస్ఐ సత్యనారాయణ, పట్నం ఎస్ఐ అర్షద్‌తో పాటు సిబ్బంది దర్యాప్తులో పాల్గొన్నారు.

-ముగ్గురు నిందితుల అరెస్ట్

సెప్టెంబర్ 9న ధర్మవరం మండలం కునుతూరు గ్రామ శివారులోని కామిరెడ్డిపల్లి క్రాస్ రోడ్, ఎస్ఎల్‌వీ రైస్ మిల్ సమీపంలో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టయిన నిందితులను ధర్మవరం మండలం పోతుకుంట గ్రామం బీసీ కాలనీకి చెందిన సిల్లా నాగరాజు, బుక్కపట్నం కుమ్మరి వీధికి చెందిన చింతకాయల నవీన్ కుమార్, ధర్మవరం మండలం పోతుకుంట బీసీ కాలనీకి చెందిన సిల్లా శివగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు.

-భారీగా చోరీ సొత్తు స్వాధీనం

నిందితుల వద్ద నుంచి 6 కిలోల 750 గ్రాముల వెండి వస్తువులు, సుమారు 40 కిలోల ఇత్తడి వస్తువులు, ఒక ఉరుము (డోలు), 6 యాంప్లిఫైయర్లు తదితర చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తం చోరీ సొత్తు విలువ సుమారు రూ.20,35,300గా పేర్కొన్నారు. అలాగే చోరీలకు ఉపయోగించినట్లు భావిస్తున్న కట్టర్, పల్సర్ మోటార్‌సైకిల్, టీవీఎస్ జూపిటర్ స్కూటీ, టీవీఎస్ ఎక్సెల్-100 మోపెడ్ వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

-ఏడు ఆలయ చోరీ కేసులు ఛేదింపు

దర్యాప్తులో నిందితులు ధర్మవరం రూరల్, బత్తలపల్లి, కనగానపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఏడు ఆలయ చోరీ కేసులకు పాల్పడినట్లు వెల్లడైందని ఎస్పీ తెలిపారు. నిందితులు రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారని, సులభంగా, త్వరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆలయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. రాత్రి వేళల్లో ఆలయాల వద్ద ఎవరూ ఉండరనే విషయాన్ని ఆసరాగా చేసుకుని ధర్మవరం పరిసర ప్రాంతాల్లోని ఆలయాల్లో వరుసగా చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు ఏడు ఆలయ చోరీ కేసులను ఛేదించి, చోరీ సొత్తును రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

-ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఆలయ నిర్వాహకులు తమ ఆలయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చోరీ సొత్తును రికవరీ చేసి కేసులను ఛేదించిన ధర్మవరం డీఎస్పీ బి.వి. జగన్నాథ రాజు, ధర్మవరం రూరల్ సీఐ ఎన్. ప్రభాకర్, ఎస్ఐ జె. రాజశేఖర్, ప్రత్యేక బృందాల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.

# నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై మున్సిపల్ అధికారుల ఉక్కుపాదం

-కమిషనర్ వెంకటరమణయ్య ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు

-అసిస్టెంట్ కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

-300 కిలోల నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం.. రూ.50 వేల జరిమానా

కదిలించే వార్త ధర్మవరం, సెప్టెంబర్ 9:





నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, నిల్వ, విక్రయాలను అరికట్టే లక్ష్యంతో ధర్మవరం మున్సిపల్ అధికారులు ఉక్కుపాదం మోపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలతో కూడిన ప్రత్యేక బృందాలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. మార్కెట్ స్ట్రీట్, ఎన్టీఆర్ సర్కిల్, పి.ఆర్.టి. స్ట్రీట్, జేజేఆర్ నగర్ వార్డులతో పాటు పలు ప్రాంతాల్లోని వ్యాపార సంస్థలు, దుకాణాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను నిల్వ ఉంచి విక్రయిస్తున్న వ్యాపారులను గుర్తించినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌శన్ తెలిపారు. తనిఖీల్లో సుమారు 300 కిలోల నిషేధిత ప్లాస్టిక్‌ను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటూ మొత్తం రూ.50 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. పర్యావరణానికి తీవ్ర నష్టం నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని కోరారు. ప్రజలు కూడా వస్త్ర సంచులు, జూట్ బ్యాగులు, పునర్వినియోగ సంచుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇకపై నిరంతర తనిఖీలు షేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, నిల్వ, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పట్టణవ్యాప్తంగా ఇకపై కూడా నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కఠిన జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన ధర్మవరం నిర్మాణానికి ప్రజలు, వ్యాపారులు మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయానికి నిదర్శనమని 'నిజం గెలిచింది

-టిడిపి కార్యాలయంలో ఘనంగా 'నిజం గెలిచింది' కార్యక్రమం

-53 దీపాలు వెలిగించిన కూటమి నేతలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 09:





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ నిర్బంధానికి గురైన 53 రోజులను గుర్తుచేసుకుంటూ పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 'నిజం గెలిచింది' స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 53 రోజుల నిర్బంధాన్ని సూచిస్తూ కూటమి నేతలు 53 దీపాలు వెలిగించి నిరసన ప్రతీకను చాటారు.?ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి,తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,తూగుట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడిని అక్రమంగా నిర్బంధించినప్పటికీ రాజ్యాంగ బద్ధమైన,న్యాయపరమైన పోరాటంతోనే ఆయన విడుదలయ్యారని గుర్తుచేశారు.ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయానికి ఉన్న తిరుగులేని శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు.'నిజం గెలిచింది -- న్యాయం గెలిచింది -- ప్రజాస్వామ్యం గెలిచింది'అనే సందేశాన్ని ఈ దీపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి,పుష్పనాథ్ రెడ్డి,పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా కార్యక్రమం

-కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉష శ్రీ

వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):



కళాశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంచేందుకు విద్యార్థులు మొక్కలు, పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉష శ్రీ సూచించారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు.కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కుమార్ రాజ, జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల కార్యాలయం వెనుక భాగంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉష శ్రీ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కళాశాల, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. స్వచ్ఛతను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా విద్యార్థులు తీసుకోవాలని తెలిపారు. పచ్చదనం పెంపుతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మై భారత్ సమన్వయకర్త రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, సుభాన్, సంజయ్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బొమ్మల క్వార్టర్స్ లో తయారవుతున్న వినాయక స్వామి విగ్రహాలను పరిశీలించిన ఉత్సవ కమిటీ కన్వీనర్, ప్రతినిధులు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 9 సెప్టెంబర్



తిరుపతి రూరల్ లో బొమ్మల కోటర్స్ పరిశీలించిన కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ. మంగళం బొమ్మల క్వార్టర్స్ లో పర్యావరణ హితమైన విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇక్కడి శిల్పుల కుటుంబాలు ఏడాది పొడవునా ఇదే పనిలో ఉంటారని కావున అందరూ వీరిని ప్రోత్సహించాలని అన్నారు. రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తిరుపతి లో వద్దని వినాయకసాగర్ లో నీటి లభ్యత తక్కువగా ఉందని, భారీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నిమజ్జనం కష్ట సాధ్యమని అన్నారు. క్వార్టర్స్ లో శిల్పులు చిట్టి, సుకన్య, వేలు, బాబు తదితరుల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుండాల గోపినాథ్, కరాటే శ్రీనివాస్, హేమకిరణ్,చెన్నం నవీన్,దీపక్ యాదవ్,చంద్రశేఖర్,రాంకుమార్, తొండము నాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, నవీన్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 53 దీపాలతో 'నిజం గెలిచింది' కార్యక్రమం

-సింహాద్రిపురంలో ఘనంగా నిర్వహించిన కూటమి శ్రేణులు



సింహాద్రిపురం అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 09:

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 53 రోజుల అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ, న్యాయం గెలిచిన సందర్భాన్ని పురస్కరించుకుని సింహాద్రిపురం గురజాల రోడ్డు సర్కిల్ వద్ద "నిజం గెలిచింది" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కూటమి నేత పుప్పాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో చంద్రబాబు నిర్బంధంలో ఉన్న 53 రోజులకు ప్రతీకగా 53 దీపాలను వెలిగించి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి లోమడ మురళి యాదవ్, పుప్పాల శ్రీధర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ప్రజాస్వామ్య చరిత్రలో చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు ఒక చీకటి అధ్యాయమని నేతలు మండిపడ్డారు.అన్ని అడ్డంకులను అధిగమించి 53 రోజుల అనంతరం న్యాయస్థానం ద్వారా ఆయన సగౌరవంగా విడుదల కావడం న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచిందన్నారు.ఎన్ని కుట్రలు పన్నినా అంతిమంగా ధర్మం, ప్రజాస్వామ్య విలువలకే విజయం దక్కుతుందనడానికి ఈ 53 దీపాల వెలుగే నిదర్శనమని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పీజీ రాజగోపాల్ రెడ్డి,పీవై సుదర్శన్ రెడ్డి, గంగిరెడ్డి,సునీల్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,రఫీ, షరీఫ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించండి

-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

-ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజలకు కౌన్సిలింగ్



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 9

పులివెందుల పట్టణ పరిధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలకు సహకరించాలని, నిబంధనలో ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల ట్రాఫిక్ సిఐ ప్రసాదరావు, అర్బన్ ఎస్ఐలు యుగంధర్ మరియు మధుసూదన్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణంలోని పూలంగుల సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ఫుట్ పాత్ ఆక్రమణదారులకు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలందరూ సహకరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారానే ఇవి సాధ్యమవుతాయని అదేవిధంగా మైనర్ బాలురులకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనదారులు లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ చీకటి రోజును గుర్తుచేసుకుంటూ కొవ్వొత్తుల వెలుగులు

వేముల కదిలించే వార్త సెప్టెంబర్ 9



టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమ కేసులో అరెస్ట్ చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిన రోజును గుర్తుచేసుకుంటూ పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి సోదరుడు పేర్ల శేషారెడ్డి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి ఆనాటి ఘటనలను గుర్తు చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు కి మద్దతుగా నాడు ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం ఏకతాటిపై నిలిచిందని వారు పేర్కొన్నారు. చీకటి ఎన్ని రోజులు ఉన్నా... వెలుగు తప్పకుండా గెలుస్తుంది" అంటూ టీడీపీ శ్రేణులు నినదించారు.

## గర్భిణులకు ఉచితంగా ప్రత్యేక వైద్య పరీక్షలు

-బ్రహ్మంగారిమఠంలో పీఎంఎస్ఎంఏ కార్యక్రమం






బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 9

ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి నెల 9వ తేదీన చేపట్టే ఈ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గర్భిణులకు హెచ్‌బీ (రక్తహీనత), బీపీ, మధుమేహం (షుగర్), బరువు తదితర రక్త పరీక్షలతో పాటు ఫీటల్ డాప్లర్ పరికరం ద్వారా కడుపులోని పిండం ఆరోగ్య స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. గర్భిణులు అధిక రక్తపోటు, రక్తహీనత బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని సూచించారు. రోజూ ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వాడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, హెల్త్ అసిస్టెంట్ మాధవ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల్లో మౌళిక వసతులు మెరుగుపరచాలి: కమిషనర్ జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 9 సెప్టెంబర్



తిరుపతిలో గరపాలక సంస్థ పరిధిలోని పార్కులను శుభ్రంగా ఉంచి, మౌళిక వసతులు కల్పించాలని కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలోని వైకుంఠపురం పార్క్, రాజన్న పార్క్, పద్మావతి పార్కులను నగరపాలక సంస్థ కమిషనర్ బుధవారం పరిశీలించారు. వైకుంఠపురం పార్కులో తాగునీటి సౌకర్యం కల్పించాలని, పార్కును పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బాత్రూంలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. రాజన్న పార్కులో లైటింగ్ స్తంభాలకు వైర్లు వేలాడుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే సరిచేయాలని, పిల్లలు ఆడుకునే పరికరాలు పాడై ఉంటే మరమ్మతులు చేయాలని సూచించారు. కలుపు మొక్కలను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పద్మావతి పార్కులో ఓ చిన్నారిని సరదాగా పలకరించిన కమిషనర్.. "నువ్వే కమిషనర్ అయితే ఈ పార్కులో ఏమేమి చేస్తావు?" అని అడిగారు. అందుకు చిన్నారి పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు ఏర్పాటు చేస్తానని చెప్పడంతో కమిషనర్ చిరునవ్వుతో స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరణి సంధ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డీఈలు మహేష్, మధు, వెంకట ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్ చెంచయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# బలపనూరులో విజిబుల్ పోలీసింగ్



**సింహాద్రిపురం క్రైమ్ కదిలించే వార్త సెప్టెంబర్ 9**

సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రిపురం ఎస్.ఐ. ఘన మద్దిలేటి గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రానున్న వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలను నిర్వహించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడవద్దని, వివాదాలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భార్యను బండరాయితో మోది హత్య

**-కుటుంబ కలహాలతో దారుణం.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు**
**-రెడ్డివారిపల్లె మాలపల్లెలో తీవ్ర విషాదం**





**చక్రాయపేట సెప్టెంబరు 9(కదిలించే వార్త) క్రైమ్ న్యూస్ :**

కుటుంబ కలహాలు ఓ మహిళ ప్రాణాలను బలిగొన్నాయి. చక్రాయపేట మండలం రెడ్డివారిపల్లె మాలపల్లెలో రాధా (40) దారుణ హత్యకు గురైంది. ఆమె భర్త నాగార్జునే హత్యకు పాల్పడి ఉంటాడని కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. నాగార్జున, రాధా దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ విషయాల్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. నాగార్జున మద్యానికి అలవాటు పడటంతో పాటు భార్య తనకు తగిన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వడం లేదని భావించేవాడని స్థానికులు తెలిపారు. భార్య నడవడికపై అనుమానాలు పెంచుకోవడంతో వివాదాలు మరింత ముదిరినట్లు చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి దంపతుల మధ్య మరోసారి ఘర్షణ జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో నాగార్జున రాధ తలపై బండరాయితో దాడి చేయడంతో ఆమె మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బుధవారం ఉదయం రాధ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు గాలించగా ఆమె మృతదేహం లభ్యమైంది. తల్లిదండ్రుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని, తన తండ్రే తల్లిని హత్య చేసి ఉంటాడని అనుమానిస్తూ కుమారుడు రుద్రప్రదీప్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో చక్రాయపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్కే వ్యాలీ సీఐ శంకర్‌రెడ్డి, చక్రాయపేట ఎస్ఐ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్‌లను రప్పించి ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలోనూ దంపతుల మధ్య వివాదాలపై పోలీస్‌స్టేషన్‌లో పంచాయతీలు జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. పరారీలో ఉన్న నాగార్జున కోసం గాలిస్తున్నామని, హత్యకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఘటనతో మాలపల్లెలో విషాదఛాయలు అలముకున్నాయి.

# 53 కొవ్వొత్తులతో టీడీపీ నిరసన

**-చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు పూర్తి.. 'నిజం గెలిచింది' అంటూ నినాదాలు**



**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి ఆధ్వర్యంలో నందిపల్లి గ్రామంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు 53 రోజుల పాటు నిర్బంధంలో ఉన్న ఘటనకు గుర్తుగా 53 కొవ్వొత్తులు వెలిగించి 'నిజం గెలిచింది' అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా రామగంగిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టు సమయంలో టీడీపీ శ్రేణులు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, అయితే కార్యకర్తలు, ప్రజలు ధైర్యంగా నిలిచి ఆయనకు అండగా నిలిచారని అన్నారు. చంద్రబాబుపై అప్పట్లో రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారని ఆరోపించారు. 53 రోజుల నిర్బంధానికి ప్రతీకగా 53 కొవ్వొత్తులు వెలిగించి ఆ ఘటనను గుర్తు చేసుకున్నామని, అంతిమంగా సత్యం, న్యాయం గెలిచాయనే సందేశాన్ని చాటడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి టీడీపీ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగిరెడ్డి, శ్రీను, సుబ్బారెడ్డి, బాషా, మురళి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్ కాలనీలో పోలీసుల అవగాహన

**-మహిళల భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు సూచనలు**



**వేంపల్లె సెప్టెంబరు 9 (కదిలించే వార్త):**

రాజీవ్‌నగర్ కాలనీలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వేంపల్లి సీఐ నరసింహులు తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. మహిళల భద్రత కోసం శక్తి యాప్, డయల్ 112 సేవలను వినియోగించుకోవాలని సూచించినట్లు సీఐ తెలిపారు. ఆపద సమయంలో ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. అదేవిధంగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం, బాల్య వివాహాలను అరికట్టడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంపై ప్రజలకు వివరించినట్లు పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా, ఓటీపీ, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా, మహిళలు లేదా బాలికలకు ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ నరసింహులు కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ,50,000 జరిమానా..

**-బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా కఠిన చర్యలు తప్పదు --**
**-లింగాల ఎస్సై డి జగదీశ్వర్ రెడ్డి..**

**లింగాల క్రైం కదిలించే వార్త సెప్టెంబర్ 9**

జిల్లా ఎస్పీ సిల్కే నచ్చికేథ్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మరియు పులివెందుల డిఎస్పి బి.మురళి ఆదేశాలు మరియు పులివెందల రూరల్ ఇన్స్పెక్టర్ కే.శాంతి లాల్ ఉత్తర్వుల మేరకు లింగాల మండల పరిధిలో 2026 ఫిబ్రవరి నెలలో లోపటనూతల గ్రామానికి చెందిన గుమ్మన స్వాతి మరియు సుజన శ్రీ కుటుంబాలు అను వారు మాటిమాటికి గొడవలు పడుతూ ఉండడం వలన వారి ఇరువురి మీద క్రైం నే 19/2026 ఖ/రా 194(2) దీచీూ కింద కేసు రిజిస్టర్ చేసి రెండు కుటుంబాలని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఇరువురి మీద ఫిబ్రవరి 24వ తేదీన 107 Crpc కింద ఒక సంవత్సరం కాలం పాటు మంచి ప్రవర్తనతో మెలుగుతామని సొంత పూచికత్తు మీద లింగాల మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనగా లింగాల ఎమ్మార్వో వద్ద బైండోవర్ కేసు నమోదు చేయడం జరిగినది. ఈ సంవత్సర కాలంలో అనగా జూన్ నెలలో పైన తెలిపిన వారిలో గుమ్మన స్వాతి అను ఆమె లింగాల పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 46/2026 u /o 103 (1) దీచీూ అను కేసులో ముద్దాయిగా ఉన్నందున లింగాల మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బైండోవర్ నియమాలు దాటి, ఆమె ప్రవర్తించినందున, ఆమె మీద లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ లింగాల ఎమ్మార్వో సార్ కి ప్రొసీడింగ్స్ రూపంలో తెలియ జేయడం జరిగినది. ఆ తరువాత లింగాల ఎమ్మార్వో పైన తెలిపిన గుమ్మన స్వాతి అను ఆమెకు 50 వేల రూపాయల జరిమానా విధించి , సదరు జరిమానా మొత్తాన్ని ప్రభుత్వం కి డిడి తీయవలసిందిగా ఆదేశించడం అయినది. లింగాల ఎమ్మార్వో ఆదేశాల మేరకు బైండోవర్ నియమాలను మీరీ ప్రవర్తించిన గుమ్మన స్వాతి అను ఆమె 50 వేల రూపాయలను ప్రభుత్వానికి జరిమానా రూపంలో చెల్లించడం జరిగినది. కావున లింగాల మండల ప్రజలందరూ



తెలుసుకోవలసినది ఏమనగా ఎవరైనా సరే చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తించరాదు. అలా ప్రవర్తించిన యెడల పై విధంగా బైండోవర్ కేసులు నమోదు చేసి చేయడం జరుగుతుంది.

# తిరుమలలో దుకాణాలకు 'జియో ఫెన్సింగ్'

**-యాప్ రూపకల్పనపై అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమీక్ష**

**తిరుమల కదిలించే వార్త 9 సెప్టెంబర్**

తిరుమలలోని దుకాణాలు, హోటళ్లు, వాణిజ్య సంస్థల వివరాలను డిజిటల్ విధానంలో సమగ్రంగా అందు బాటులోకి తీసుకురావడంతో పాటు, లైసెన్సుల పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు టీటీడీ ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని శ్రీ పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో యాప్ ను రూపొందిస్తున్న అమరావతి సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. దీనిపై ఆ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా యాప్ గురించి అదనపు ఈవోకు వివరించారు. తిరుమలలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు, ఇతర వాణిజ్య కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం, లైసెన్సు వివరాలు, గడువు తేదీలు తదితర అంశాలు ఒకే వేదికపై అందుబాటులో ఉండేలా యాప్ ను రూపొంది స్తున్నట్లు తెలిపారు. జియో ఫెన్సింగ్ సాంకేతికత ఆధారంగా



దుకాణాల ఖచ్చితమైన స్థానాలను గుర్తించి, వాటి నిర్వహణ, పర్యవేక్షణను సులభతరం చేసేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. అనంతరం యాప్ రూపకల్పన పురోగతి, అందులో పొందుపరుస్తున్న సదుపాయాలు, జియో ఫెన్సింగ్ వ్యవస్థ అమలు, లైసెన్సింగ్ నిర్వహణ తదితర అంశాలపై అదనపు ఈవో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకత మరియు సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ యాప్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. తిరుమలలోని అన్ని వ్యాపార



సంస్థల వివరాలను సమగ్రంగా నమోదు చేసి, సేవల నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీ ఇన్ ఛార్జ్ ఎఫ్ఏడీసీఏఓ రవి ప్రసాదు, తిరుమల ఎస్టేట్ ఆఫీసర్ వేంకటేశ్వర్లు, సీఏఓ వెంకట రమణ, ఇన్ ఛార్జ్ ఐటీ జీఎం శ్రీ వేంకటేశ్వర్లు నాయుడు, అమరావతి సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు 15న శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం

**-భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి టీటీడీ పెద్దపీట**

**తిరుమల కదిలించే వార్త 9 సెప్టెంబర్**

తిరుమలకు వచ్చే భక్తులకు తొలిసారిగా లైఫ్ ఇన్సూరెన్స్ భాషా, సాంస్కృతిక అభివృద్ధికి టీటీడీ సహకారం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో బుధవారం ఛైర్మన్ అధ్యక్షతన టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి ఛైర్మన్ మీడియాకు వెల్లడించారు. ముఖ్యాంశాలు తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నాం. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ నెల 14వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సెప్టెంబర్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తాం. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ముఖ్యమంత్రిగారి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నాం. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి పెద్దశేష వాహన సేవలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రిలయన్స్ సంస్థ టీటీడీకి విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. అదే కార్యక్రమంలో 2027 సంవత్సరానికి సంబంధించిన టీటీడీ క్యాలెండర్లు, డైరీలను ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ 10 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచుతున్నాం. బ్రహ్మోత్సవాల్లో దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాలతో పాటు సింగపూర్, జర్మనీ దేశాల నుంచి కళాకారులు పాల్గొననున్నారు. భక్తుల భద్రతకు 3,000 మంది పోలీసులతో పాటు 2,500 మంది టీటీడీ నిఘా, భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నాం. తిరుమలలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు 3,000 నుంచి 3,300 మంది సిబ్బందిని నియమిస్తున్నాం ఈ ఏడాది గరుడసేవకు గతేడాదితో పోలిస్తే 15 నుంచి 20 శాతం మంది భక్తులు అదనంగా వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. గరుడసేవ రోజున గతేడాది 6.13 లక్షల మందికి అన్నప్రసాదం అందించగా, ఈసారి 9.30 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇది గతేడాదితో పోలిస్తే 52 శాతం అదనం. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. దర్శనం, వసతి, అన్నప్రసాదం, రవాణా, భద్రత, వైద్యం, పారిశుద్ధ్యం, విద్యుత్, పుష్పాలంకరణలు తదితర అన్ని విభాగాల్లో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం, సురక్షితమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించడమే టీటీడీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా టీటీడీ, పోలీస్, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్టమైన, సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు టీటీడీ సిద్ధంగా ఉంది. ఇతర అంశాలు భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, తిరుమలలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అందించే బీమాను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నాం. శ్రీవారి దర్శనానికి



వచ్చే భక్తులు తిరుమలలో సహజ మరణం సంభవించిన సందర్భంలో లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించాం. ఈ విధానాన్ని దేశంలోనే తొలిసారిగా ఆలయాల పరిపాలనలో టీటీడీ ప్రవేశ పెట్టింది. ఈ పథకం ద్వారా మరణించిన భక్తుని కుటుంబానికి రూ.2 లక్షలు చెల్లిస్తారు. ఇందుకోసం 3 సంవత్సరాలకు రూ.1.60 కోట్లు మంజూరు చేశాం. నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపాం. చెన్నైలోని శ్రీ పద్మావతి అ మ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం చేసేందుకు రూ.17.05 కోట్లకు ఆమోదం తెలిపాం. తిరుపతిలో తెలుగు, సంస్కృత అకాడమీకి కేటాయించిన టీటీడీ భవనం లైసెన్సు గడువును మరో మూడేళ్లపాటు, అంటే 02-11-2026 నుంచి 01-11-2029 వరకు పొడిగించేందుకు ఆమోదం తెలిపాం. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, జేఈవోలు డా.ఎ.శరత్, ప్రభల గోపినాథ్, సివిఎస్వో కే వి మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుందుర్పి మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తైన కొవ్వొత్తుల ర్యాలీ

**కదిలించే వార్త కుందుర్పి**

నిజం గెలిచింది... నీతి నిలిచింది అక్రమ అరెస్ట్ నుంచే విముక్తి కి మూడేళ్ల నిజం గెలిచింది కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కుందుర్పి టిడిపి మండల కన్వీనర్ ధనంజయ టిడిపి కార్యకర్తలు ఒక కిలోమీటర్ మెయిన్ రోడ్డు నందు క్రోవత్తులు ర్యాలీ చేశారు – చంద్రబాబు గారి అక్రమ అరెస్టుకు మూడేళ్లు – కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం – నాటి చీకటి రోజుకు నిరసనగా – 53 కొవ్వొత్తులు వెలిగించిన టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ – సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజు రాజకీయ దురుద్దేశంతో జగన్ కుట్రపూరితంగా పెట్టించిన తప్పుడు కేసులో చంద్రబాబు గారిని అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారు. 53 రోజులు పాటు జైలులో నిర్బంధించారు. నాటి చీకటి రోజును



నిరసిస్తూ.. 'నిజం గెలిచింది' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు గారికి ప్రజలు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఉండవల్లి నివాసంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ 53 కొవ్వొత్తులు వెలిగించారు. ఐదు దశాబ్దాల నిస్వార్ధ రాజకీయ



విలువల శిఖరం నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యములా తప్పుడు కేసుల నుంచి బయటకు వచ్చారని లోకేష్ పేర్కొన్నారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు గారికి శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**-ఆర్ ఎస్ యు కడప జిల్లా అధ్యక్షుడు కొండయ్య**

**కడప సెప్టెంబర్ 8 కదిలించే వార్త**

కడప జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ( ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో బుధవారం కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా డి ఆర్ ఓ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు కడప జిల్లా అధ్యక్షుడు కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.7,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కళాశాలల నుంచి ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి



విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు జస్వంత్ కుమార్, సహాయ కార్యదర్శి వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీకి సంకెళ్లు వేసి రాక్షసానందం పొందారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి






- సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొచ్చారు
-చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లైనా సందర్భంగా నగరంలో కాగడాల ప్రదర్శన
-టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సాగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా
-రాష్ట్రం కోసం ఎన్నో భరించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- చంద్రబాబు అరెస్టుతో జగన్ పతనాన్ని తెచ్చుకున్నారన్న ఎంపీ అంబికా

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్ రెడ్డి రాక్షసానందం పొందారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో 'పగబట్టి చేశారు-నిజం గెలిచింది' పేరుతో అనంతపురం నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. సామాన్య ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 2023 అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని.. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ఎన్ని సేవలు అందించారో తెలుగు ప్రజలు ఎవరూ మర్చిపోరున్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్భందించారన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా ఒక 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని అర్ధరాత్రి వేళ అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడం నాటి వైసీపీ సైకో పాలనకు పరాకాష్ట అని దగ్గుపాటి అన్నారు. సీఐడీ, పోలీసు వ్యవస్థలను అధికార పార్టీ తమ సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబుని అరెస్టు చేసినా... ఎక్కడా కుంగిపోకుండా తన నిజాయితీని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనలు తెలిపారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. హైదరాబాద్, బెంగళూరు, అమెరికా, లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ ప్రవాసాంధ్రులు చంద్రబాబు గారికి మద్దతుగా ఐటీ కారిడార్లలో నిరసనలు చేపట్టారన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటికి వచ్చారన్నారు. నాడు జైలు గోడల మధ్య చంద్రబాబు గారు పడ్డ కష్టం, క్యాడర్ చేసిన త్యాగాలు వృథా పోలేదని.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుపరిపాలన వైపు అడుగులు వేస్తోందన్నారు. ఏపీని అమరావతి, పోలవరం ద్వారా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇటు మంత్రి నారా లోకేష్ అటు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. అందుకే ఈరోజు ఆ చీకటి రోజులు గుర్తు చేసుకుంటూ ఈ ప్రదర్శన నిర్వహించామని సామాన్య ప్రజలు సైతం తరలివచ్చి సంఘీభావం తెలిపారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. చంద్రబాబు పై కక్ష సాధింపులకు పాల్పడిన వైసీపీకి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని ఆరోజు తెలుగు ప్రజలంతా నమ్మారని కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం నిరంకుశంగా



వ్యవహరించి తన పతనాన్ని తానే కోరి తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లిలో 53 లక్షల జల్ జీవన్ మిషన్ పనులలో భాగంగా బోరు ఏర్పాటు

-తాగునీటి కష్టాలకు చెక్
-కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు

**గండేపల్లి సెప్టెంబర్ 9 (కదిలించే వార్త) :**



గండేపల్లి గ్రామంలో 53 లక్షల రూపాయలతో జల్ జీవన్ మిషన్ ద్వారా బోర్లు, పైప్ లైన్లు, మోటార్లు ఏర్పాటు చేసారని గండేపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు అన్నారు.బుధవారం శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బోరును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ గండేపల్లి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం 50%, రాష్ట్ర ప్రభుత్వం 50% భాగస్వామ్యంతో జలజీవన్ మిషన్ నిధుల నుంచి 53 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు.ఈ నిధులతో గ్రామంలో కొత్త బోర్లు, పైప్ లైన్లు, మోటార్ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, దీంతో గ్రామ ప్రజల దీర్ఘకాలిక తాగునీటి కష్టాలు తీరనున్నాయని అన్నారు.తీవ్ర వర్షాభావం, సూపర్ ఎల్ నినో ప్రభావంతో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, తాగునీటి అవసరాలతో పాటు చెరువుల నీటిని కూడా నిలబెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ప్రజల కష్టాలు తెలుసుకుని పాలిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, కంటిపూడి రామయ్య, వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, ఇప్పెర్ల సురేష్, ఉప్పలపాటి గోపాలకృష్ణ, బొల్లిన వేణుబాబు, చుండ్రు బ్రహ్మరాజు, వెంపాటి రాంబాబు, ఉండవిల్లి రాధాకృష్ణ, మాచిన బాబురావు, చిటికెల కన్నబాబు, నాళం వీరబాబు,దారా కాటయ్య, మామిడిపాక వెంకటరత్నం, ఉప్పలపాటి రాంబాబు, గరికిపాటి రమణ, పైల రమణ, బోసారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులంతా సీసీఆర్‌సీ కార్డులు పొందాలి-ఏవో జోకా అమృత

-ఉత్తరకంచి,రాచపల్లిలో కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులపై అవగాహన

**ప్రత్తిపాడు,సెప్టెంబర్ 9 (కదిలించే వార్త)**



ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి,రాచపల్లి గ్రామాల్లో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ), పంట నమోదు అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అర్హులైన ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డు పొందాలని,తాము సాగు చేస్తున్న పంట వివరాలను ఈ-క్రాప్‌లో కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు.సీసీఆర్‌సీ కార్డు ద్వారా బ్యాంకుల నుంచి పంట రుణాలు పొందడంతో పాటు ప్రభుత్వ పథకాలు,పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మణి, కృష్ణ, గ్రామ పెద్దలు,రైతులు,కౌలు రైతులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు విజేతలకు తుమ్మలపల్లి రమేష్ ఘన సన్మానం

**జగ్గంపేట సెప్టెంబర్ 9 (కదిలించే వార్త) :**





కరాటేలో ప్రతిభ చాటుతూ గిన్నిస్ రికార్డు సాధించిన కాట్రావులపల్లి గ్రామ యువకులను జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కోటంశెట్టి లావరాజు, ఏడాకుల శ్రీనివాస్ హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించి గిన్నిస్ రికార్డు సాధించిన సందర్భంగా రమేష్ వారి స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించడం నియోజకవర్గానికే గర్వకారణమని,ఇటువంటి ప్రతిభావంతులైన యువతను మరింతగా ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గిన్నిస్ రికార్డు సాధించిన లావరాజు, శ్రీనివాస్‌లను అభినందించి వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి గ్రామ అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్,సూరంపాలెం బాలు,అడబాల వీరబాబు,వనం రాంబాబు, ఏనుగు రాజా, నార్ల దినేష్, దాడి మణికంఠ, సప్ప నాగరాజు, సప్పోరయ్య, పప్పు భావన ఋషి, దొడ్డి వెంకటరమణ, పులి ప్రసాద్,మాదారపు వీరబాబు, కాయల మణికంఠ,గుంటముక్కల చిన్న, కొలమూరు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి అవగాహన పోస్టర్స్ విడుదల చేసిన డి యం ఎచ్ ఓ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు

**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించడం లో భాగంగా ప్రజల అవగాహన కోసం పోస్టర్స్ , పాంప్లెట్స్ ను జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు త న కార్యాలయంలో జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టి బి కార్యక్రమ అధికారి డాక్టర్ బి జయలక్ష్మి మరియు ప్రోగ్రామ్ అధికారులతో కలిసి విడుదల చేశారు, ఈ సందర్భంగా డి యం ఎచ్ ఓ మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది చేత ఇంట ింటి సర్వే నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానిత కేసులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపి వైద్యుల చేత వ్యాధి నిర్ధారింపజేసి వెంటనే ఉచితంగా ఎం డి టి మందులను అందించడం జరుగుతుందని తద్వారా వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని అలాగే కుష్టు వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యం ను కూడా నిర్మూలించవచ్చని తెలియజేశారు ,కావున జిల్లాలోని వైద్య సిబ్బంది 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మీ మీ ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వైద్యం అందించాలని,అలాగే వైద్య సిబ్బందికి వైద్య అధికారులుశిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శివారెడ్డి,పారామెడికల్ అధికారి నాగన్న, డిపిఎమ్ఓ లు రామదాస్ ,తిప్పేస్వామి పాల్గొన్నారు



# వినాయక చవితి పండుగ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

-స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదు



**లింగాల క్రైం కదిలించే వార్త సెప్టెంబర్ 9**

లింగాల మండలం అంబకపల్లి గ్రామంలో బుధవారం పులివెందుల రూరల్ సీఐ శాంతి లాల్ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తుల తో వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను గ్రామస్తులందరూ శాంతియుతంగా జరుపుకోవాలని ఆర్గనైజర్లు స్వామి వారి నిమజ్జనం అయ్యేవరకు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా పోలీసులకు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు..

# నిజం గెలిచింది.. చంద్రబాబుపై అక్రమ కేసులకు ప్రజలే తీర్పు

-తిరుపతిలో నిజం గెలిచింది కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు




**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'నిజం గెలిచింది' కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. తిరుపతి ఎన్టీఆర్ సర్కిల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జీబీ చౌదరి తో కలిసి పూల నాగరాజు పాల్గొని చంద్రబాబు నాయుడు పై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, అరెస్టును నిరసిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసినా ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని ఎవరూ చెరపలేకపోయారని అన్నారు. తప్పుడు కేసులు, రాజకీయ కక్ష సాధింపులతో ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిని అణచివేయాలని ప్రయత్నించినా, చివరకు సత్యమే గెలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు పోరాటానికి ప్రజల మద్దతు, కార్యకర్తల అండ ఎప్పటికీ ఉంటుందని, నిజం గెలిచిందికార్యక్రమం ప్రజాస్వామ్య విజయానికి ప్రతీకగా నిలిచిందని పూల నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎంకె చౌదరి, మాజీ సర్పంచ్ మోహన రంగా, టిడిపి నాయకుడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు పొందాలి-ఏవో నాగం సుధామాధురి

-సింహాద్రిపురం,ముక్కోళ్లు గ్రామాల్లో రైతులతో సమావేశం
-ప్రత్యేక డ్రైవ్ ఈ నెల 16 వరకు





**కిర్లంపూడి,సెప్టెంబర్ 9 (కదిలించే వార్త) :**

వ్యవసాయ,రెవెన్యూ శాఖల సమన్వయంతో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రం (సీసీఆర్‌సీ) జారీపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారిణి నాగం సుధామాదిరి తెలిపారు.సెప్టెంబర్ 9 నుంచి 16 వరకు అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా బుధవారం సింహాద్రిపురం, ముక్కోళ్లు గ్రామాల్లో కౌలు రైతులతో సమావేశాలు నిర్వహించారు.భూమిలేని కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ పొందాలని వ్యవసాయ అధికారిణి సుధా మాధురి సూచించారు.భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేవలం 11 నెలల కాలపరిమితితో రెవెన్యూ శాఖ గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా సీసీఆర్‌సీ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.సీసీఆర్‌సీ కార్డులు పొందిన కౌలు రైతులకు నేరుగా ఎరువులు పొందడం,ఈ-పంట నమోదు,పంట నష్టం నమోదు,పంట రుణాలు పొందడం,పంటల బీమా పథకంలో చేరడం వంటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు.కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్ సీతారామమూర్తి,వీఏఏలు సునీత,దుర్గ,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "నిజం గెలిచింది" కార్యక్రమం

**జగ్గంపేట సెప్టెంబర్ 9 (కదిలించే వార్త):**



జగ్గంపేటలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో "నిజం గెలిచింది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై 53 కొవ్వొత్తులు తో దీపాలు వెలిగించే కార్యక్రమం నిర్వహించారు. 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, 53 రోజుల తర్వాత అక్టోబర్ 31న రాజమండ్రి జైలు నుంచి విడుదల ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు అని, నాలుగున్నర దశాబ్దాలు అవినీతి మరక లేని నాయకుడిపై ఎటువంటి ఆధారాలు లేకుండా వైసీపీ ప్రభుత్వం చేసిన కక్ష సాధింపు చర్య ఇది అని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో అవినీతి జరగలేదని కోర్టులో తేలిపోయింది. ఏ దర్యాప్తు సంస్థ ఆధారాలు చూపలేకపోయింది. క్లీన్ చిట్ వచ్చింది. నిజం గెలిచింది అని అన్నారు.53 రోజులు ఒక వ్యక్తికి పడిన శిక్ష కాదు, రాష్ట్రం మొత్తం అనుభవించిన శిక్ష. ప్రజాబలం ఉన్న చంద్రబాబును కేసులతో అణగదొక్కాలని చూస్తే 2024 ఎన్నికల్లో ప్రజాబలంతో ఘన విజయం సాధించాడు. నిజాయితీకి ఓటమి లేదని రుజువైంది.వ్యవస్థలను విధ్వంసం చేసిన జగన్ ను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి మారలేదు. 16 వేల డీఎస్సీ పోస్టులను 300 కేసులతో అడ్డుకున్నారు. అమరావతి, పోలవరం లాంటి ప్రాజెక్టులను అడ్డుకున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారంతో చిచ్చు పెడుతున్నారు.చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా మార్చేందుకు, విజన్ 2047 లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వరరావు, పాండ్రంగి రాంబాబు, గెద్దాడ సత్యవేణి, వేములకొండ జోగారావు, పీ లా మహేష్, సాంబత్తుల చంద్రశేఖర్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీరాజాపురంలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపిన టిడిపి నాయకులు



గండేపల్లి సెప్టెంబర్ 9 (కదిలించే వార్త)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టిన సంఘటన జరిగి బుధవారానికి మూడు సంవత్సరాలు పూర్తి అవడంతో మండలంలో ఎన్టీరాజపురంలో సొసైటీ అధ్యక్షుడు కంటిపూడి సత్యనారాయణ మల్లేపల్లి లో గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలగ రెడ్డి భద్ర రావు ఆధ్వర్యంలో 53 కొవ్వొత్తుల వెలిగించి నిరసన తెలిపారు. ఏ తప్పు చేయకుండా జైల్లో పెట్టారని ఆయన కడిగిన ముత్యంలా బయటికి వచ్చారన్నారు వారన్నారు. ఈ కార్యక్రమంలో కానుగొనల శ్రీనివాస్,కేతిన బాబి, పెద్దకాపు,బత్తిన శీను, దార్లంక నూకరాజు,తెలగ రెడ్డి ప్రకాష్,పోతుల కృష్ణ,జి లోవరాజు,ఇంటి సత్యనారాయణ, తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## రాచపల్లి పీహెచ్‌సీలో ఈ-సంజీవని కార్యక్రమంపై పరిశీలన

**-ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**

ప్రత్తిపాడు సెప్టెంబర్ 9 (కదిలించే వార్త)



ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ బుధవారం పరిశీలించారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఈ-సంజీవని కార్యక్రమం నిర్వహణకు పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న వసతులు,అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు,సిబ్బందితో కార్యక్రమం అమలుకు సంబం అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్‌లో సత్యసాయి జిల్లా క్రీడాకారుల సత్తా

## అండర్-17 బాలికల జట్టుకు ఛాంపియన్‌షిప్.. అండర్-23 బాలుర జట్టుకు రన్నరప్ స్థానం

**-విజేతలను అభినందించి శాలువాలతో సత్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-క్రీడాకారులను ప్రోత్సహిస్తాం.. ప్రతిభను వెలికితీస్తాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-క్రీడల్లో గెలుపే కాదు.. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలే లక్ష్యంగా అలవర్చుకోవాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**





ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09:--

తిరుపతిలో ఆగస్టు 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026 టైటిల్ పోటీల్లో సత్యసాయి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటారు. ఈ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో సత్యసాయి జిల్లా బాలికల హాకీ జట్టు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా అండర్-23 బాలుర విభాగంలో సత్యసాయి జిల్లా బాలుర హాకీ జట్టు హోరాహోరీగా పోరాడి ద్వితీయ స్థానాన్ని సాధించి రన్నరప్‌గా నిలిచింది. జిల్లా స్థాయిలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అభినందించారు. విజేతలైన బాలికల జట్టు, రన్నరప్‌గా నిలిచిన బాలుర జట్టు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్రీడల్లో విజయం సాధించడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల మరింత పెరుగుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవసరమైన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు. అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026లో సత్యసాయి జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా, బాలుర జట్టు రన్నరప్‌గా నిలవడం జిల్లాకు మరి ముఖ్యంగా ధర్మవరానికి గర్వకారణమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని సత్యసాయి జిల్లా పేరును, ధర్మవరం పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులకు ఆయన ఆకాంక్షించారు. విజయాలు సాధించిన క్రీడాకారులతో పాటు వారికి శిక్షణ అందించిన కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, క్రీడా సిబ్బంది, తల్లిదండ్రులను కూడా మంత్రి అభినందించారు. క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ధించిన అంశాలపై వివరాలు తెలుసు కున్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్యప్రభ,జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత,డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంతి,రాచపల్లి వైద్యులు డాక్టర్ గీత,డాక్టర్ ఉషశ్రీ,టీడీపీ నాయకులు బుద్ధరాజు గోపిరాజు,పంచాయతీ కార్యదర్శి,వీఆర్వో,స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 టిప్పర్ లు సీజ్

పట్నం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 09:




కలెక్టర్ ఆదేశానుసారం మైనింగ్ అధికారులు బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్న 4 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సదరు టిప్పర్లను 1).AP39WU0354 2).AP39 WC3446 3).AP26TE 6449 4).AP 05 TG 1245 తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పట్నం ఎస్.హెచ్.ఓ (SHO) కు అప్పగించడం జరిగింది. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎడిమైన్స్ అమీర్ బాషా, సునీత బాయి, సర్వేయర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గంపేట డివిజన్ ఏపీ ఎస్.ఈ.ఈ 327 సర్వసభ్య సమావేశం

జగ్గంపేట సెప్టెంబర్ 9 (కదిలించే వార్త)



జగ్గంపేట గోకవరంరోడ్ లో గల శివ పార్వతి ఫంక్షన్ హాల్లో జగ్గంపేట డివిజన్ ఏపీ ఎస్ ఈ ఈ - 327 యూనియన్ సర్వసభ్య సమావేశం డివిజన్ గౌరవ అధ్యక్షుడు ఎన్ ఎస్ నాయుడు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి రీజినల్ అధ్యక్షుడు పి ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు,కంపెనీ గౌరవ అధ్యక్షుడు కాశి మోహనరావు,రీజినల్ ట్రెజరర్ షేక్ బషీర్,జగ్గంపేట డివిజన్ గౌరవ అధ్యక్షుడు దువ్వా సూరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భం గా కంపెనీ సెక్రటరి పి ఎస్ ఎస్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ఉన్న సభ్యుల సమస్యలు పరిష్కరించుటయే తమ ప్రధాన అజెండా అని ఈ పి ఎఫ్ టూ జీపీఎఫ్,కాంట్రాక్టు కార్మికుల రెగ్యులర్ చెయ్యాలని, జె ఎల్ ఏం రిక్రూట్మెంట్ చెయ్యాలని ఓ అండ్ ఏం స్టాఫ్ జే ఈ లు, జూనియర్ అసిస్టెంట్ కన్వర్షన్లు తొందరగా ఇవ్వాలని, టాటా ఏ ఐ జి మెడికల్ పాలసీ వల్ల కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు తొలగించాలని, ఉద్యోగుల సమస్య లు పరిష్కరించాలని పి అర్ సి కమిటీ వెయ్యాలని మేనేజ్మెంట్ను డిమాండ్ చేసారు. ఈ సందర్భం గా యూనియన్ కార్యక్రమాలు నచ్చి వివిధ యూనియన్ లు నుండి లైనమన్లు బి ప్రసాద్ వి శ్రీమన్నారాయణ, ఏ .రామకృష్ణ 327 యూనియన్ లో జాయిన్ అయినారు. వారిని కంపెనీ నాయకులు కాశి మోహన్ రావు పి ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆహ్వానించారు. ఈ సర్వసభ్య సమావేశంనకు కంపెనీ ఉపాధ్యక్షుడు ఎన్ సత్యనారాయణ, రంపచోడవరం డివిజన్ సెక్రటరీ కేవీ రమణ,ఎల్ ఐ బి హెచ్ శ్రీనివాసరావు , పెద్దాపురం డివిజన్ అధ్యక్షురాలు వి అనంతలక్ష్మి,జగ్గంపేట డివిజన్ అధ్యక్షుడు అర్ . అప్పారావు, సెక్రటరీ వై వి ఏ సత్యనారాయణ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రావు, ట్రెజరర్ బోస్ ,డివిజన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ జె నరేష్ , సీనియర్ అసిస్టెంట్ రమణ, లైన్ ఇన్స్పెక్టర్లు పూడి సత్యనారాయణ , వై వి రమణ, డీవీ రమణ, లైనమన్లు కేవీ నారాయణరావు, అసిస్టెంట్ లైనమన్ లు పి .వీరేంద్ర,జె ఎల్ ఏం లు మురళి, కృష్ణ, దుర్గారావు, రాజేష్, పలువురు ఈ అర్ ఓ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఆ చీకటి రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు

**-అందుకే జగన్ రెడ్డిని 11కి పరిమితం చేశారు**

**-నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**-చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత**

**-ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :

2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా



కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**-బీసీలు బలహీన వర్గాలు కాదు.. ఆత్మగౌరవంలో ఎక్కడా తలవంచరు -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-బీసీ ప్రధానిగా దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపింది ప్రధాని నరేంద్ర మోదీనే - - మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-ప్రజల ఆశీర్వాదంతో ధర్మవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**-సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్**










ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09:--

ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామంలో శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గొట్లూరు గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ధర్మవరం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తాను అత్యధికంగా సందర్శించిన ఆలయం గొట్లూరు ఆంజనేయస్వామి ఆలయమేనని తెలిపారు. గ్రామస్తుల ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవ చేసే అవకాశం పొందానని పేర్కొన్నారు. గొట్లూరు గ్రామం అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఐక్యంగా నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలో రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు సాగడం వల్ల గొట్లూరు గ్రామం జాతీయ స్థాయిలో రెండుసార్లు ఉత్తమ గ్రామంగా గుర్తింపు పొంది అవార్డులు సాధించిందని మంత్రి ప్రశంసించారు. బీసీలు బలహీన వర్గాలు కాదని, సామాజికంగా వెనుకబడి ఉండవచ్చుగానీ ఆత్మగౌరవం విషయంలో ఎవరి ముందు తలవంచే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఒక బీసీ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి, వరుసగా మూడుసార్లు ప్రజల మద్దతు పొందడం బీసీలకు గర్వకారణమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' స్ఫూర్తితో దేశంలో సమూలమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. పేదలకు ఇళ్లు, ప్రతి ఇంటికి తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, ముద్రా రుణాలు, గ్రామీణ రహదారులు, జాతీయ రహదారులు, వందే భారత్ రైళ్లు, రైతులకు పీఎం కిసాన్ పెట్టుబడి సాయం వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్టను ప్రధాని నరేంద్ర మోదీ మరింత పెంచారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన వారికి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా లేదా పరిశీలించడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న సిబ్బందిని సత్కరించడం, విద్యార్థులతో మమేకమై వారి ఆలోచనలు తెలుసుకోవడం, 'సేవా సేతు' కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17న సాయంత్రం ప్రతి గ్రామంలో 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజాసేవను కొనసాగిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి గత రెండు సంవత్సరాల్లో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. జలజీవన్ మిషన్ పనులు, దశాబ్దాలుగా రహదారులు లేని గ్రామాలకు రహదారి సౌకర్యం, ఉపాధి హామీ, వీబీజీ-రామ్‌జీ పనులు, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. కదిరి--ముదిగుబ్బ మధ్య సుమారు రూ.650 కోట్లతో హైవే అభివృద్ధి పనులు తీసుకొస్తున్నామని తెలిపారు. ధర్మవరం ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు కల్పించే దిశగా ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరు చేయించామని, చేనేత కార్మికుల అభివృద్ధి కోసం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ తీసుకొచ్చామని చెప్పారు. ధర్మవరం ప్రాంతంలో వైద్య సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని, ముదిగుబ్బలో ఆస్పత్రి నిర్మాణం, గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, ధర్మవరంలో డయాలసిస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తన విధానమని మంత్రి స్పష్టం చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ సహాయం పొందేందుకు అర్హత కలిగి ఉంటే వారికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు ఓటు వేసినా, వేయకపోయినా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేయడం తన బాధ్యతగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలులో వేగం పెరిగిందన్నారు. పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు, అర్హులైన వారికి ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం', 'దీపం' వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని, చేనేత కార్మికులు, మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు తదితర వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ప్రయాణ సౌకర్యం పెరగడంతో పాటు ఆరోగ్య సేవలను సులభంగా పొందే అవకాశం ఏర్పడిందని మంత్రి వివరించారు. గతంలో ఖర్చు భయంతో పెద్ద ఆస్పత్రులకు వెళ్లని మహిళలు, ఇప్పుడు ఉచిత బస్సు సదుపాయంతో మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ సంఖ్య పెరగడం ప్రజలు వైద్య సేవలను మరింతగా వినియోగించుకుంటున్నారనడానికి నిదర్శనమన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల వరకు వైద్య సహాయం అందుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, అందించిన ఆశీర్వాదాలకు రుణపడి ఉంటానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, ఓబీసీ ఇన్చార్జి కాపు రామచంద్ర రెడ్డి, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శులు చంటి, అశోక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ ఓబీసీ జిల్లా ఇన్చార్జి రామాంజనేయులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, ఓబులేసు, తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరమును ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్...







-యోగా కార్యక్రమంలో పాల్గొని కీలక అంశాలను ప్రస్తావించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
-ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-యోగా ఒకరోజు కార్యక్రమం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-ఆయుష్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.. రెండేళ్లలో రూ.435 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-ఆయుష్‌కు ప్రాధాన్యత.. 150 కొత్త డిస్పెన్సరీల ఏర్పాటు -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-యోగా ఒకరోజు కార్యక్రమం కాదు.. నిత్య జీవన విధానంగా మారాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09:--

ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్‌పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, యోగా గురూజీ భీష్మయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దాదాపు మూడున్నర దశాబ్దాలుగా యోగా సాధన చేస్తూ, అనేకమంది యోగా సాధకులను తయారు చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న గురూజీ భీష్మయ్య గారిని అభినందించారు. ఈ యోగా మందిరంలోకి అడుగుపెట్టగానే ఎంతో ప్రశాంతమైన అనుభూతి కలిగిందని, జ్ఞానం, కరుణ, అహింసకు ప్రతీకలైన గౌతమ బుద్ధుడు, స్వామి వివేకానందుల చిత్రాలు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. ఇంత అద్భుతమైన మందిరాన్ని ఏర్పాటు చేసిన గాజుల సోమశేఖర్ రెడ్డి గారికి, వారి మిత్రబృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో యోగా, ప్రాణాయామం, ఆయుర్వేదం వంటి విధానాలకు వేల సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందిందని, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడంలో భారత్ కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు యోగాను అవలంబిస్తున్నాయని, యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చున్నారు. యోగా కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజుకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యోగాను ఇంటింటికీ తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని, గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో యోగా సాధనను విస్తరించేందుకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఇప్పటికే సుమారు 13 యోగా కేంద్రాలు పనిచేస్తున్నాయని, యోగా సాధకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. 2014 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ రంగానికి సుమారు రూ.109 కోట్లు ఖర్చు కాగా, 2024 తర్వాత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో రెండు సంవత్సరాల్లో సుమారు రూ.435 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అనేక ఆయుష్ డిస్పెన్సరీలను ఆధునీకరించడంతో పాటు 150 కొత్త డిస్పెన్సరీలను ప్రారంభించామని, ధర్మవరం ప్రాంతానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గుంటూరు సమీపంలో రూ.100 కోట్లతో సెంట్రల్ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ యోగా అండ్ నేచురోపతి ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలో నిర్మాణ ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు. అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి నివారించే ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. యోగా, ప్రాణాయామం వంటి ఆరోగ్యకరమైన జీవన విధానాలను ప్రజలు అలవర్చుకుంటే అనారోగ్య సమస్యలు తగ్గడంతో పాటు ప్రభుత్వంపై వైద్య వ్యయ భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. మన చుట్టూ సహజంగా లభించే అశ్వగంధ, తిప్పతీగ, మునగాకు, ఉసిరి వంటి ఔషధ మొక్కల ప్రాధాన్యతను ప్రజలు గుర్తించాలని మంత్రి సూచించారు. ఔషధ మొక్కల సాగును రైతుల్లో ప్రోత్సహిస్తున్నామని, ఆరోగ్య పరిరక్షణతో పాటు భవిష్యత్తులో ఈ రంగం ద్వారా రైతులకు మంచి ఆదాయ అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ లక్ష్య సాధనలో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ఆరోగ్యం ఉంటేనే సంపద, సంతోషం ఉంటాయి. యోగా కేవలం వ్యాయామం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానం. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ధర్మవరం యోగ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, సత్య సాయి జిల్లా క్రీడల అధికారి కిషోర్, సత్రసాల ప్రసన్నకుమార్, బంధనాతం సూర్యప్రకాష్, ఓంశాంతి సిస్టర్ రాధమ్మ, కట్టా రవికుమార్, కోనాపురం సాయిప్రసాద్, ఈశ్వరయ్య, పవన్ నాయక్, యోగ గురువులు, యోగ సాధకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుల నుంచి విముక్తికి మూడేళ్లు..నిజం గెలిచింది..
## ఎమ్మెల్యే అమిలినేని అత్యంత దారుణమైన రోజు

-ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన నాయకుడిని నిర్బంధించడం దారుణం
-ఆనాడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ధర్నాలు చేసిన టీడీపీ నాయకులపై కేసులు పెట్టరు..
-కనీస వసతులు కూడా లేకుండా ఇబ్బంది పెట్టారు...
-జైల్లోనే చంపాలనే కుట్రలు సైతం పన్నారు
-ఈనాడు జిల్లాకు కృష్ణా నీళ్లు తీసుకువచ్చి ఆదుకున్న నాయకుడు
-మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించారు..
-ప్రజలంటే చాలా చులకనగా చూసారు..ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం
అన్న ఎన్టీఆర్ నినాదంతో రాష్ట్రాన్ని ముందుకు నడుపుతున్నారు..




కళ్యాణదుర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :

నారా చంద్రబాబు నాయుడు గారిపై పెట్టిన అక్రమ కేసులతో 53 రోజులు జైలులో గడిపి చివరికి సుప్రీం కోర్టులో నిరూపించలేకపోవడంతో ఆ కేసును కొట్టివేయడంతో నేటికి మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిజం గెలిచింది అన్న నినాదంతో నాటి వైసీపీ నియంత్రత్వ పాలనపై కొవ్వొత్తులతో శాంతి ర్యాలీని పట్టణంలోని టీ సర్కిల్ నుంచి చేపట్టి అంబెడ్కర్ విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి నివాళి అర్పించి అక్కడి నుంచి పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వరకు వెళ్లి అక్కడ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు...

# స్థానిక సంస్థల ఎన్నికలపై.. 'అనంత'లో సన్నాహక సమావేశం















అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :

అనంతపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక సమావేశం. ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన పార్టీ రీజనల్ కోర్డినేటర్ మిధున్‌రెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి..

**-మిధున్‌రెడ్డి కామెంట్స్ :**

– రాష్ట్రంలో కూటమి పాలన సగం సమయం పూర్తి చేసుకుంది. టీడీపీ సినిమాకు ఇంటర్వెల్ అయిపోయింది. – ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా వైఎస్ జగన్ పరిపాలనే బాగుండేది అనే చర్చ జరుగుతోంది. – వైసీపీ హయాంలో ఎక్కడా లేనివిధంగా ఒకే నోటిఫికేషన్‌తో పెద్ద ఎత్తున సచివాలయ ఉద్యోగుల నియామకాలు పూర్తి చేస్తే.. ఒక్క ఆరోపణ కూడా రాలేదు. కానీ కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించింది. – రెండేళ్లుగా రైతాంగం కష్టాలు అన్నీఇన్నీ కావు. విద్యార్థులు, యువత ఉద్యోగాల కోసం ర్యాలీలు చేస్తున్న పరిస్థితి ఉంది. తెలుగుదేశం పార్టీ ఇంటింటికీ టీడీపీ చేపడితే ప్రజలెవరూ పట్టించుకోలేదు. – కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఎంతో మంది వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుంటునే క్యాడర్‌కు న్యాయం జరుగుతుంది. – స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమంతా పటిష్టంగా పని చేద్దాం. అందరూ పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేయాల్సి ఉంటుంది. మేం పెద్ద నాయకులమని భావించవద్దు. అందరూ పోటీకి సిద్ధంగా ఉండండి. – ప్రజల పక్షాన మనం బలంగా పోరాడుతున్నాం. అధికారం ఉందని మనపై అక్రమ కేసులు పెడుతున్నారు. ఇకపై ఏ కార్యకర్తపైనా అయినా అక్రమ కేసులు పెడితే వకాల్తాపై సంతకం చేసి ఇవ్వండి. మీ అందరికీ నేను తోడ్పాటుగా ఉంటా. – ప్రతి నియోజకవర్గంలో 10 వేల మంది వరకు ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నాం. మన కష్టానికి గుర్తింపు ఈ ఐడీ కార్డు. రెండు వారాల్లో ఈ కార్డులను అందజేస్తాం. – రెండేళ్ల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన నెట్‌వర్క్ ఏర్పడింది. ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్దాం. – ఎన్టీఆర్ ప్రభంజనంలోనే అనంతపురం పార్లమెంట్ మనం గెలిచాం. ఈసారి ఎన్నికల్లో అనంతపురం జెడ్పీ గెలవడానికి మనకు అవకాశాలు ఉన్నాయి. మునిసిపాలిటీ, కార్పొరేషన్లు కూడా మనం గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం.
– గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉంటే.. 2029 ఎన్నికల్లో మన విజయానికి తిరుగులేదు.

**-అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి కామెంట్స్ :**

– గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు అందాయి. జగన్ కంటే.. ఎక్కువ పథకాలు ఇస్తామని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. – రెండేళ్ల కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. లోకల్‌బాడీ ఎలక్షన్‌లో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారు. – ఈ ప్రభుత్వంలో అమరావతిలో తప్పితే ఎక్కడ అభివృద్ధి లేదు. ఇతర ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల స్థానాల్లో మనం విజయకేతనం ఎగురవేద్దాం.

**-అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :**

– స్థానిక సంస్థల ఎన్నికలను బలంగా ఎదుర్కొందాం. – ప్రతిపక్షం మనకు కొత్త ఏమీ కాదు. – 2014లో మన పార్టీ గెలవకపోయినా, ఎవరూ అధైర్యపడలేదు. కలిసికట్టుగా పనిచేసి 2019లో విజయం సాధించాం. – వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశాం. కుల, మత, ప్రాంత, రాజకీయాలు చూడకుండా పథకాలు అందజేశాం. ప్రజా సేవే పరమావధిగా పని చేశాం. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాం. కానీ ఐదేళ్లలో మనం చేసిన మంచిని బలంగా చెప్పుకోలేకపోయాం. – ఐదేళ్ల వైసీపీ పాలనలో కొన్ని విషయాల్లో మనం వెనుకపడ్డాం. భవిష్యత్‌లో అలాంటి పరిస్థితి రాకుండా చూసుకుందాం. – వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ విషయాన్ని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంగా చెప్పారు. – పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదాం. – కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని ముందుకు వెళ్తున్నారు. – రెండేళ్ల పాలన అవినీతి నిలయంగా మారిపోయింది. మట్టి, ఇసుక, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోంది. ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నారు. – గతంలో అనంతపురం జిల్లాలో అనేక అరాచకాలను బలంగా ఎదుర్కొన్నాం. ఇప్పుడు కూడా ఎదుర్కొంటాం. – 2029 సార్వత్రిక ఎన్నికల్లో మనం విజయం సాధించాలంటే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా గెలవాలి. – అందరూ ఐక్యమత్యంగా ఉందాం. పార్టీ నియమించిన అభ్యర్థులను గెలిపిద్దాం. కలిసికట్టుగా గ్రామాల్లో అధికార పార్టీని ఎదుర్కొందాం. – అనంతపురం జిల్లాపరిషత్, మేయర్ స్థానాతోపాటు మునిసిపల్ చైర్మన్ల స్థానాలను కూడా కైవసం చేసుకునేలా ముందుకుసాగుదాం. – జిల్లాలో ఎమ్మెల్యేలు నియంతల్లా వ్యవహరిస్తున్నారు. – స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలి. సమర్థవంతులైన అభ్యర్థులను నిర్ణయించుకుని గెలిపించుకుందాం. బహుశా అక్టోబర్ లేదా నవంబర్ నెలలో ఎన్నికలు ఉంటాయి. – ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా ప్రతినిధుల అవినీతితోపాటు సూపర్ సిక్స్ సహా 143 హామీలపై నిలదీద్దాం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు, కూటమి పరిపాలన వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిద్దాం. ? సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, పార్టీ సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి లు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి వైయస్సార్ సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అక్రమ కేసులు ఎవ్వరూ భయపద్దు అందరికి అండగా ఉంటామన్నారు. విభేదాలను పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# పోలీసుల ఒత్తిడి నివారణకే యోగా సాధన





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించి, శారీరక ధారుద్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బందికి బుధవారం ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్, హెడ్ కానిస్టేబుల్ చలపతి సిబ్బందితో పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం చేయించి వాటి ఉపయోగాలను వివరించారు. దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు. ఈ యోగా సాధనను ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షించగా.. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఐ పవన్ కుమార్, పలువురు ఆర్ఎస్ఐలు మరియు ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

**-జిల్లా వ్యాప్తంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పోలీసుల సమావేశాలులి**

**- ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాలతో పోలీసుల అవగాహన కార్యక్రమాలు**





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పోలీసు ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా డీఎస్పీల పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో బుధవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

**-ఈ సందర్భంగా నిర్వహకులు పాటించాల్సిన పలు భద్రతా నియమాలను అధికారులు స్పష్టం చేశారులి**

ముందస్తు అనుమతులు : మంటపాల ఏర్పాటుకు ఆన్‌లైన్/పోలీస్ శాఖ ద్వారా ముందస్తుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. విద్యుత్, అగ్నిమాపక జాగ్రత్తలు : నాణ్యమైన విద్యుత్ వైరింగ్ ఉపయోగించాలని, ప్రమాదాల నివారణకు మండపాల వద్ద నీరు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి. డీజేలపై నిషేధం : ఉత్సవాల్లో డీజేల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పరిమితికి లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వాడుకోవాలి. వాలంటీర్ల నిఘా : ప్రతి మంటపం వద్ద నిర్వాహకులు, శిక్షణ పొందిన వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలు పర్యవేక్షించాలి. మంటపాల వద్ద, నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవాలను, ఊరేగింపులను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకొని పోలీసు వ్యవస్థకు సహకరించాలని కోరారు. ఈ సమావేశాల్లో ఆయా ప్రాంతాల సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS**

**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**



ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కోరారు. ా‌లీస్ స్టేషన్లు మరియు కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రాజీపడే క్రిమినల్, ట్రాఫిక్ చలాన్లు, సివిల్ కేసులను ఈ అవకాశం ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చు. లోక్ అదాలత్‌లో లభించే తీర్పు కోర్టు తీర్పుతో సమానమని, దీనివల్ల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ఉభయ పక్షాల మధ్య సంబంధాలు మెరుగవుతాయని తెలిపారు. కేసులు త్వరితగతిన ముగింపు కావాలనుకునే వారు వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను కానీ, న్యాయ సేవాధికార సంస్థను కానీ సంప్రదించవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని వివాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# గిరిజనులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించాలి













**-అన్ని శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలి.. నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటాం..**

**-ఎస్టీలు సమస్యలను కమీషన్ దృష్టికి తీసుకురావాలి.. వాటి పరిష్కారానికి కృషి చేస్తాం..**

**-ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమీషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి..**

**-ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమీషన్ 24 గంటలు పనిచేస్తుంది..**

**-ఎస్టీ కమీషన్ సభ్యులు పి.వెంకటప్ప..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**

– గిరిజనులకు సంక్షేమ ఫలాలు సక్రమంగా అందించాలని, అన్ని శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలని, ఇందులో నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల రాష్ట్ర కమిషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి పేర్కొన్నారు. – అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీఓలు, డిఎస్పీలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, సభ్యులు పి.వెంకటప్ప, కె.మల్లేశ్వరరావులతో కలిసి ఎస్టీ కమీషన్ ఛైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. – ఈ సందర్భంగా ఎస్టీ కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ ఈరోజు పామిడి మండలంలో పర్యటించి గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే కోణంలో ఈ సమీక్ష చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గిరిజనుల ఉన్నతిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, అందుకే కమీషన్ నేరుగా జిల్లాల్లో పర్యటిస్తోందని పేర్కొన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ వద్ద ఉన్న ఎస్టీ సంక్షేమ పథకాల రికార్డులను పక్కాగా సిద్ధం చేసుకోవాలన్నారు. కేవలం నోటి మాటగా సమాధానం చెబితే సరిపోదని, ప్రతీ అంశానికి సంబంధించిన లిఖితపూర్వక రికార్డులు సమర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయిస్తున్న వాటా వారికి సక్రమంగా అందుతుందో లేదో కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తుందన్నారు. ఆయా శాఖల పరిధిలో ఖచ్చితంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఎక్కడైతే రూల్ ఆఫ్ రిజర్వేషన్ జరగలేదో, అక్కడి నుంచి వచ్చిన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలన్నారు. అలాగే ప్రతి గిరిజన పల్లెలో కూడా డ్రైనేజీలు ఖచ్చితంగా నిర్మాణం కావాలని, పల్లెల్లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి పనులు చేపట్టాలన్నారు. ?కొన్ని గ్రామాల్లో శ్మశాన వాటికలు లేవని, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి ఉద్యోగుల వివరాలకు సంబంధించి వారి పేర్లతో సహా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించారా లేదా? వాటి ఉపయోగాలు, వారి అర్హతలతో పాటు కమిషన్ వారి దృష్టికి నివేదిక పంపాలన్నారు. ఇందులో ఎవరైతే నిర్లక్ష్యం వహిస్తున్నారో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని భావించి వారిపై చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయా శాఖలపై ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తీసుకోక తప్పదన్నారు. కొన్నిచోట్ల అక్రమంగా పనులు చేస్తున్నారని తమకు సమాచారం వచ్చిందని, డిపార్ట్‌మెంట్‌లో గమనించి, నిజంగా అక్రమంగా జరిగిన విషయాలపై చర్యలు తీసుకుంటామన్నారు.? ఎక్కడైనా ఏమైనా జరిగితే అధికారుల దృష్టికి, కమిషన్‌కు అన్నింటిపై ఫిర్యాదులు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. అధికారులు మానవత్వంతో నడుచుకోవాలన్నారు. ?ఎవరైతే బాధితులు ఉన్నారో వాళ్లకు న్యాయం జరిగేలా ఖచ్చితంగా దరఖాస్తులు ఇవాలని, సమస్యలపై కమీషన్ దృష్టికి పిటిషన్లు పెట్టాలని, అన్యాయం జరిగిన వారిని ఖచ్చితంగా ఆదుకుంటామన్నారు. ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. – ఈ సందర్భంగా ఎస్టీ కమీషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్టీ కమిషన్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఎస్టీలకు సంక్షేమ ఫలాలు అందేలా కమీషన్ పనిచేస్తుందని, వారికి ఇవ్వాల్సిన వాటా ఇవ్వాలని, లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్టీ గురుకులాల్లో ఎక్కువ సీట్లు పెంచాలని, అక్కడ ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలన్నారు. హెడ్ కానిస్టేబుల్స్ నియామకాల్లో 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పామిడి మండలం పాలెంతండాలో, అవసరమైన చోట స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని, జిపికొట్టాలకు రోడ్డు వేయించాలన్నారు. కంబదూరు, సెట్టూరు, కుందుర్పి మండలాల్లో ఎస్టీలకు భూ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని, ఎస్టీలందరికీ ట్రాన్స్ఫార్మర్లు ఇబ్బంది పెట్టకుండా విద్యుత్ అధికారులు ఇవ్వాలన్నారు. నాగలగుడ్డం గ్రామంలో బోర్లు వేసినా నీరు పడడం లేదని, బోర్లు వేయించాలన్నారు. అనంతపురం నగరంలోని రాణినగర్, భవాని నగర్, తదితర ప్రాంతాల్లో ఎస్టీ కాలనీలు ఉన్నాయని, అక్కడ ఎస్టీలను కొందరు బెదిరిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని భవాని నగర్, నాయక్ నగర్ లలో మురికి కాలువలను కట్టించాలని, మున్సిపల్ కాంప్లెక్స్ లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం షాపులు కేటాయించాలన్నారు. అండేపల్లి, తిమ్మాపురం, నరసాపురం, ఎర్రగుడి, పాలెంతండా, గుత్తి టౌన్, తదితర గ్రామాల పరిధిలో వ్యవసాయ పొలాలకు డిపిల కోసం ఎస్టీలు దరఖాస్తు చేశారని, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి డీపీలు ఇవ్వాలని, ఎస్టీ కాలనీలలో అవసరమైన చోట కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వెంకటంపల్లి పెద్దతండా, చిన్నతాండ తదితర చోట్ల ఎస్టీ రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలన్నారు. ఆర్టీసీ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్ ల వివరాలు తీసుకొని కమిషన్ ఎదుట హాజరు కావాలన్నారు. మోడల్ స్కూల్స్, కస్తూరిబా స్కూల్స్ లలో సీట్ల కేటాయింపులో ఎస్టీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హౌసింగ్ పరిధిలో దరఖాస్తు చేసిన ప్రతి గిరిజనులకు ఇల్లు మంజూరు చేయాలన్నారు. గుంతకల్, గుత్తి, తాడిపత్రి, తదితర మున్సిపాలిటీలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి ఎస్టీలకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఎస్టీలకు అందే సంక్షేమ ఫలాలను పూర్తిగా అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజనులకు ఎక్కడైనా అన్యాయం చేస్తే ఉపేక్షించమని, ప్రభుత్వం దృష్టికి కమిషన్ తీసుకెళ్తుందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. – ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల పరిధిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎస్టీలు, సంఘం నాయకులు నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎస్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను శాలువా కప్పి సన్మానించారు. – ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఆర్డీఓలు వసంతబాబు, ప్రేమంతకుమార్, శ్రీనివాస్, డిఎస్పిలు, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్ ఖాన్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, సీపీఓ బాలాజీ నాయక్, పిఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, మున్సిపల్ కమిషనర్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కోసం కళాజాత కార్యక్రమాలు ప్రారంభం

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**

**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**





ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి (APSACS) ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కళాజాత కార్యక్రమాలను బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఈరోజు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణ, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స పొందడం, అలాగే హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 26 ప్రాంతాల్లో రెండు కళాజాత బృందాలు వీధి నాటకాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన కల్పిస్తాయన్నారు . ఈ కార్యక్రమాలు జిల్లాలోని సుమారు 20 మండలాల్లో నిర్వహించబడనున్నాయి. జిల్లా ఎయిడ్స్, టీబీ మరియు కుష్ఠ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన వైద్య సేవలను వినియోగించుకోవడం, అలాగే వ్యాధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం కోసం ఈ అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జి.వి. రమణ, డా. శివ రెడ్డి, Leprosy నాగన్న, దిశ నారాయణ స్వామి , లింక్ వర్కర్స్ ప్రోగ్రాం డి.ఆర్.పీ. రమేష్ యాదవ్, టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం సిబ్బంది, లింక్ వర్కర్స్ ప్రోగ్రాం సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎస్. టి. కమిషన్ ఛైర్మన్

**-అనంతపురం, సెప్టెంబరు:9**

**అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 09 :**



రాష్ట్రంలోని గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కరించ డమే ఎస్. టి. కమిషన్ ముఖ్య లక్ష్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి తెలిపారు. జిల్లా పర్యటన భాగంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలను పర్యటిస్తూ తండాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు. నిన్నటి రోజున శ్రీ సత్య సాయి జిల్లా లోని కదిరి ,నల్లచెరువు, ముదిగుబ్బ మండలాల్లో పర్యటించడం జరిగిందని ముఖ్యంగా తండావాసులు ఆయా తాండాలలో తాగునీటి సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని బోర్లు వేసిన కూడా భూగర్భ జలాలు అడుగంటి పోయినందున నీటి కొరత ఏర్పడుతుందని అలాగే తమ కాలనీలకు రోడ్డు తదితర మౌలిక సదుపాయాలు సరిగా లేవని తమ దృష్టికి విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ట్యాంకర్ల రూపంలో తాత్కాలికంగా చర్యలు తీసుకొని నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నట్టు తెలిపారు. అలాగే ఎల్ నినో వర్ష బావ పరిస్థితుల వల్ల సకాలంలో వర్షాలు లేక రైతులు పెట్టిన పంటలు చేతికి అందక తీర నష్టం జరుగుతుందని అందువల్ల రైతులను కూలీలను ఆదుకోవాలని కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ గిరిజనుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వారు కోరుతున్నట్లు ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ గా తాను సమస్యలను పరిశీలించి పై విషయాలపై స్పందిస్తూ ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అంతేగాక భూ వివాద సమస్యలు కూడా ఉన్నాయని, పట్టాల మంజూరులో పలు నిరు పేద గిరిజన కుటుంబాలకు అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని, గిరిజన ప్రజలకు సంబంధించి స్మశాన వాటికలు కూడా లేవని, అక్రమ కేసులు రద్దు చేయాలని తదితర ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టిని సారించి గిరిజన ప్రజలు ఎదుర్కొంట్రా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగంలోకి రావాలని ఈ విషయంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని అలాగే అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేయాలని ఎస్టి కమిషన్ చైర్మన్ సూచించారు. కమిటీ సభ్యులు పి. వెంకటప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్టీ కమిషన్ ద్వారా క్షేత్రస్థాయిలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయా పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అదే అంశాలను పరిశీలిస్తోందని తెలిపారు. ప్రభుత్వ శాఖ అధికారులు కూడా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా అర్హులకు అన్యాయం జరిగినట్లు రుజువైతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గిరిజన విద్యా సంస్థల నిర్వహణ, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గౌరవ సభ్యులు కె. మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పేద గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆయా సమస్యల పై తక్షణమే స్పందించి ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో ప్రేమాశీథ్ కుమార్, డి టి డబ్ల్యూ శ్రీనివాసరావు, అర్బన్ తాసిల్దార్ డి .రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి గిరిజన ప్రజల నుండి పలు సమస్యలతో కూడిన అర్జీలను కమిషన్ బృందం స్వీకరించింది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710